# మనం


జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - ఆదివారం - 03 - నవంబర్ -2024 సంపుటి : 8 సంచిక : 314 పేజీలు : 8 | వెల : రూ.5

HYDERABAD | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | AMARAVATHI | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM


**ముహూర్తం**

కార్తీక మాసం, దక్షిణాయణం, శుక్ల పక్షం, వర్జ్యం 9:14నిమిషాల నుంచి 10:58నిమిషాలకు వరకు రాహుకాలం ఉదయం 9నుంచి 10:30గంటల వరకు, యమగండం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3గంటల వరకు, దుర్ముహూర్తం ఉదయం 6నుంచి7గంటల వరకు , అమృత ఘడియలు రాత్రి 7:42నుంచి 9:28వరకు



నిలబడి నీళ్లు తాగితే మజా ఏముంది? అది కామనే కదా.. అనుకున్న ఒక జింక పిల్ల ఇలా విన్యాసాలు(జింకాస్టిక్స్) చేస్తూ దాహం తీర్చుకుంది. ఎంతైనా యూత్ తీరే వేరబ్బా!!!

# మోదీవి అబద్ధాలు

## బీజేపీ రాష్ట్రాల కన్నా తెలంగాణ మిన్న

## మహిళలు ఆశీర్వదిస్తుండ్రు

## 50 వేల మంది యువతకు ఉద్యోగాలిచ్చినం

## ఓర్వలేకే ప్రధాని రాష్ట్రంపై బురద జల్లుతుండ్రు

## 'ఎక్స్'లో నిప్పులు చెరిగిన సీఎం



**హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్బ్యూరో):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ వేదికగా స్పందించిన సీఎం.. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చేసిన వ్యాఖ్యలపై ధీటైన సమాధానం ఇచ్చారు. కేంద్రం చేసిన అవాస్తవాలపై స్పష్టత ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్లో పోస్టు చేశారు సీఎం. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల

...మిగతా 2లో



# అయిదేండ్లు ఆయనే..

## సీఎం మార్పుపై మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్):** రాష్ట్రంలో సిఎం మార్పు అనేది ఉండదు, మరో నాలుగు సంవత్సరాల ఒక నెల రేవంత్రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ప్రతిపక్షం కాబట్టి తాము ఏదో ఒకటి మాట్లాడాలని విపక్ష నాయకులు తమకు తోచింది మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఎంత ఇబ్బంది ఉన్నా కూడా తల తాకట్టు పెట్టయినా

...మిగతా 2లో

# ఇక అలల ప్రయాణం

## సాగర్ టూ శ్రీశైలం

- నెరవేరనున్న పర్యాటకుల చిరకాల కోరిక
- అటవీ అందాల మధ్య అద్భుత ప్రయాణం
- కృష్ణమ్మ పరవళ్లపై అద్భుతం
- లాంచ్ ప్రారంభించిన తెలంగాణ టూరిజం

2



# రెండు ప్రమాదాలు.. 8మంది దుర్మరణం

## కేరళలో రైలు ఢీకొని నలుగురు..

## మెదక్ జిల్లా రోడ్డు ప్రమాదంలో మరో నలుగురు

హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్): కేరళలో విషాదం చోటుచేసుకుంది. షోరనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని నలుగురు మృతిచెందారు. శనివారం తిరువనంతపురం వెళ్తున్న కేరళ ఎక్స్ప్రెస్ ఢీకొనడంతో తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు సహా నలుగురు పారిశుధ్య కార్మికులు మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే స్టేషన్కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న షోరనూర్ వంతెన సమీపంలోని

...మిగతా 2లో

# 25నుంచి పార్లమెంట్ శీతకాల సమావేశాలు

## జమిలీ ఎన్నికలు వక్ఫ్ సవరణ బిల్లులపై చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 2 (మనంన్యూస్): పార్లమెంట్ శీతకాల సమావేశాలు ఈ నెల 25నుంచి డిసెంబర్ 20వరకు జరగనున్నాయి. జమిలీ ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు తదితర కీలక బిల్లులపై చర్చ జరనుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వక్ఫ్ బిల్లును ఆమోదించి తిరుతామని కేంద్ర మంత్రి అమిత్షా ప్రకటించారు.

# ఉచితాలతో సంక్షోభం

## ఎడాపెడా హామీలపై మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, నవంబర్ 2(మనంన్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధమైన హామీలు ఇవ్వబోమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. బడ్జెట్ ఆధారంగా మాత్రమే హామీలు ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే రాష్ట్రం ఆర్థిక సంక్షోభానికి లోనవుతుందని హెచ్చరించారు. ఖర్గే విలేకరులతో మాట్లాడుతూ.. మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 వంటి ఎలాంటి హామీలను ఇవ్వడం లేదు. బడ్జెట్ ఆధారంగా మాత్రమే హామీలు ఇవ్వాలి. ప్రణాళిక లేకుండా ప్రగతి సాధించడం కష్టం. ఇలాటి పరిస్థితుల్లో ఇవ్వబోయే హామీలు నెరవేర్చలేకపోతే, భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. రోడ్ల నిర్మాణానికి కూడా నిధుల పొంది ఉంటే, ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉంటారు. ప్రభుత్వానికి విఫలత రాకుండా చూసుకోవాలి' అన్నారు. అయితే ఎన్నికల సమయంలో ప్రజలను ఆకట్టేందుకు కాంగ్రెస్

...మిగతా 2లో

# యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాలె



- విద్యా వ్యవస్థకు గౌరవం తీసుకురావాలె
- ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర విచారణ అవసరం
- వెస్ ఛాన్సలర్లతో సీఎం రేవంత్ రెడ్డి

2

# హామీల అమలు అట్టర్ఫ్లాప్

## మాజీమంత్రి తన్నీరు హరీష్రావు



**హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్):** రాష్ట్రంలో వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. 300 రోజులైనా అవి అమలు చేయడంలో విఫలమైందని మాజీ మంత్రి హరీష్రావు మండిపడ్డారు. ఆ పార్టీది నెరవేర్చని హామీల కథ అని.. సీఎం రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణనే కాదని, మొత్తం దేశాన్నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1.61 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే.. రేవంత్ దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని అన్నారు. సీఎం భర్తీ చేసినట్లు చెబుతున్న 50 వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి, ధ్రువపత్రాల పరిశీలన చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా.? అని నిలదీశారు. 'ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్లో ఉన్న నియామక పత్రాలను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల ఇస్తామని ఇప్పటికీ నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం వాస్తవం కాదా.?. డిసెంబర్ 9 లోపే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సగం మందికి కూడా చేయనిది నిజం కాదా.?' అని నిలదీశారు. 'అవి వాస్తవాలు కాదా.?''పింఛను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి 11 నెలలైనా అమలు చేయకపోవడం వాస్తవం కాదా.?. 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఇంకా అమలు చేయలేదు. విద్యా భరోసా కింద ఒక్కో విద్యార్థికి రూ.5 లక్షలు ఇస్తామని ఇంకా నెరవేర్చలేదు. అన్ని పంటలకూ బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం ప్రీమియం బియ్యం రకాలకు మాత్రమే పరిమితమయ్యారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం హామీ ఇంకా నెరవేర్చలేదు. విద్యార్థినులకు ఎలక్ట్రిక్ వాహనాలు ఇస్తామన్న హామీని నెరవేర్చలేదు.' అని హరీశ్ రావు మండిపడ్డారు.

...మిగతా 2లో

# మెట్రో రైలు రెండో దశకు పరిపాలనా అనుమతులు



## 76.4 కిలోమీటర్ల మేర విస్తరణ,ఐదు కారిడార్ల నిర్మాణం

**హైదరాబాద్:** మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో 196ని జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రెండో దశ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,313 కోట్లను వెచ్చించనుంది. రెండో దశ పార్ట్-ఏలో ఐదు కారిడార్ల నిర్మాణంకారిడార్ 4 - నాగోలు ఖీ శంషాబాద్ ఎయిర్పోర్టు (36.8కి.మీ)

...మిగతా 2లో



# కార్తీకమాస దీపోత్సవ వేడుకలు

## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్):** కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా దేవాదాయ శాఖ నేటి నుండి 'సామూహిక కార్తీకమాస దీపోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహిస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. 2 నవంబర్ 2024 నుండి 1 డిసంబర్ 2024 వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లో కార్తీకమాస

...మిగతా 2లో

# యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాలె

**హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్)**

రాష్ట్రంలోని యూనివర్సిటీలను నూటికి నూరు శాతం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఉన్నత విద్యకు సంబంధించి గడిచిన పదేండ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత విద్యా మండలికి, వైస్ చాన్సలర్లకు సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ గారితో పాటు అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు ముఖ్యమంత్రి తో జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యామండలి, వీసీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎవరి ప్రభావితంతోనో వైఎస్ చాన్సలర్ పోస్టులకు ఎంపిక జరగలేదని, మెరిట్, సామాజిక సమీకరణల ఆధారంగానే ఎంపిక జరిగిందన్నారు. బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. కొంతకాలంగా యూనివర్సిటీల పట్ల విశ్వాసం సన్నగిల్లిందన్నారు. తిరిగి వర్సిటీల గౌరవం పెంచే దిశగా పని చేయాలని సూచించారు.



యూనివర్సిటీలను 100 శాతం ప్రక్షాళన చేయాలని, గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లను విద్యార్థులు యేళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి ప్రమాణాలను పెంచే చర్యలు మొదలు పెట్టాలని, అవసరమైతే కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలన్నారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛతో పాటు ప్రభుత్వ సహకారం ఉంటుందని వివరించారు. తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సివస్తుందన్నారు. యూనివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపైన దృష్టి సారించాలని తెలిపారు. అలాంటి విద్యార్థులను గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. సీఎంను కలిసిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకృష్ణా రెడ్డి, కార్యదర్శి ప్రొ. శ్రీరాం వెంకటేశ్, విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఆయా వర్సిటీలకు కొత్తగా నియమితులైన వైస్ చాన్సలర్లు ప్రొ. ఎం. కుమార్ (ఉస్మానియా), ప్రొ. ప్రతాప రెడ్డి (కాకతీయ), ప్రొ. జీఎన్ శ్రీనివాస్ (పాలమూరు), ప్రొ. నిత్యానంద రావు (తెలుగు), ప్రొ. అల్తాఫ్ హుస్సేన్ (మహాత్మాగాంధీ), ప్రొ. యాదగిరి రావు (తెలంగాణ), ప్రొ. అల్దాస్ జానయ్య (జయశంకర్ వ్యవసాయ), ప్రొ. రాజిరెడ్డి (కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వర్సిటీ), ప్రొ. ఉమేష్ కుమార్ (శాతవాహన), ప్రొ. సూర్య ధనుంజయ (మహిళా వర్సిటీ), ప్రొ. గోవర్ధన్ (బాసర ఐఐఐటీ)లున్నారు.

## మెట్రో రైలు రెండో దశకు పరిపాలనా అనుమతులు



**మొదటి పేజీ తరువాయి**

కారిడార్ 5 - రాయదుర్గం ఖీ కోకాపేట నియోపోలిస్ (11.6 కి.మీ)
కారిడార్ 6 - ఎంజీబీఎస్ ఖీ చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ)
కారిడార్ 7 - మియాపూర్ ఖీ పటాన్చెరు (13.4 కి.మీ)
కారిడార్ 8 - ఎల్బీనగర్ ఖీ హయత్ నగర్ (7.1 కి.మీ)
మెట్రో రైలు రెండో దశ పార్ట్-బి
కారిడార్ 9 - శంషాబాద్ ఖీ ఫ్యూచర్ సిటీ

## ఉచితాలతో సంక్షోభం



**మొదటి పేజీ తరువాయి**

పార్టీ పలు హామీలను ఇస్తోంది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ, ఇప్పుడు అందించిన ఉచిత పథకాల అమలుకు విఫలమవుతోందని విమర్శలు వస్తున్నాయి. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం ప్రారంభమైన నెల రోజుల్లోనే నిలిపివేయడానికి సిద్ధమవుతోందని సమాచారం. తెలంగాణలో ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చడంలో నిస్పృహగా ఉన్న కాంగ్రెస్పై విపక్షాలు కఠినమైన విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీలపై వెనకడుగు వేస్తున్నట్లు భావిస్తున్నారు.

## మోదీవి అబద్ధాలు



**మొదటి పేజీ తరువాయి**

మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్లో పోస్టు చేశారు.నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి ప్రధాని చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7, 2023 నుంచి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం'' అని సీఎం చెప్పుకొచ్చారు.

'' ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్లు జరిగాయి. 42,90,246 మంది లబ్ధిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్మెంట్ డ్రైవ్ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన 50వేల మందికి ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మాస్టర్ప్లాన్ ఖరారు చేయబడుతోంది. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్ను సెట్ చేశాం. గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం'' అని రేవంత్ రెడ్డి ఎక్స్లో స్పష్టం చేశారు.

## రెండు ప్రమాదాలు.. 8మంది దుర్మరణం

**మొదటి పేజీ తరువాయి**

రైల్వే ట్రాక్ ఉన్న చెత్తను తొలగిస్తున్న సమయంలో న్యూఢిల్లీ-తిరువనంతపురం రైలు మధ్యాహ్నం 3.05 గంటలకు కార్మికులను ఢీకొట్టినట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు.. అధికారులు సంఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అయితే కార్మికులు.. రైలును గమనించి ఉండకపోవచ్చని అధికారులు తెలిపారు. అయితే తదుపరి విచారణ జరుగుతోందని షోరనూర్ రైల్వే పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురి మృతదేహాలు లభ్యం కాగా..నాలుగో వ్యక్తి మృతదేహం నదిలో పడిపోయింది. దాన్ని వెలికితీసేందుకు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.తెలంగాణలో....మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మనోహరబాద్ (మం) పోతారం దగ్గర వాటర్ ట్యాంకర్ను బైక్ ఢీకొట్టిన ఘటనలో నలుగురు మృతి మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు ఇద్దరు పిల్లలు విగతజీవులుగా మారారు. పోతారం దగ్గర రోడ్డుపై రైతులు ధాన్యం ఆరబోయడంతో ఒకవైపు నుంచే రాకపోకలు సాగించటంతో ప్రమాదం సంభవించింది. ప్రమాదం తర్వాత ఆగకుండా వాటర్ ట్యాంకర్ డ్రైవర్ పరారయ్యాడు. మృతదేహాలు తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకుని మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కార్తీకమాస దీపోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి**

దీపోత్సవ వేడుకలను కన్నులపండువగా నిర్వహించేలా కార్యనిర్వహణాధికారులు, అసిస్టెంట్ కమిషనర్లకు మంత్రి సురేఖ ఆదేశాలు జారీ చేశారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అన్ని దేవాలయాల్లో కార్తీక దీపోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు రెండు మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు ఉచితంగా అందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఈవోలను నిర్దేశించారు. కార్తీక మాస దీపోత్సవ వేడుకలకు హాజరయ్యే మహిళా భక్తులకు ఉచితంగా పసుపు కుంకుమ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన దేవాలయాల్లో మహిళా భక్తులకు బ్లౌజ్ పీస్ ల అందజేయం, ప్రతిరోజు సాయంత్రం సామూహిక దీపోత్సవ సమయంలో ప్రత్యేక ప్రసాద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత దేవాలయానికి చెందిన నిధులు, దాతల సహకారం ద్వారా ఇతర



కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందని, ప్రతిరోజు సాయంత్రం స్థానిక కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి రోజులను పురస్కరించుకుని మొత్తంగా కార్తీక మాసంలో ఐదు రోజులపాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. స్థానిక కళాకారులతో పాటు, రాష్ట్ర, రాష్ట్రేతర ప్రముఖ కళాకారులతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారని, ప్రవచనాలు, భజనలు, కీర్తనలు, భక్తి పాటలు, శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యాలు, బుర్రకథ, హరికథ తదితర కార్యక్రమాలను దేవాదాయ శాఖ చేపడుతుందన్నారు. కార్తీకదీపాలను వదిలేందుకు నీటి కొలనుల ఏర్పాటు చేయడం జరుగుతుందని, భక్తి ఛానల్, ఎఫ్ఎం రేడియో తదితర సమాచార సాధనాల ద్వారా కార్తీక మాస దీపోత్సవ వేడుకల ప్రచారం చేస్తామన్నారు. అవకాశమున్నచోట ప్రత్యేక 'నది హారతి' కార్యక్రమాల నిర్వహణ, టీజీ ఆర్టీసీ సహకారంతో ప్రత్యేక రవాణా సదుపాయ కల్పన , కార్తీక మాస దీపోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా అభిషేకాలు, హోమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు వంటి ప్రత్యేక పూజల నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. కార్తీక మాస దీపోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేవా దాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్తీక సోమవారాల్లో ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. కార్తీక మాసం మొదటి సోమవారమైన 4 నవంబర్ 2024 న కీసర లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం నిర్వహించే కార్తీక మాస దీపోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.



## అయిదేండ్లు ఆయనే..

**మొదటి పేజీ తరువాయి**

సరే ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మా ప్రభుత్వానికి చాలా ప్రతిష్టాత్మకమన్నారు. రాష్ట్రంలో ఈనెల 5, 6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక 15రోజుల్లో గ్రామ కమిటీల ద్వారా ఎంపిక పూర్తి చేసి ఆ వెంటనే జాబితాల ఖరారు.ఇది నిరంతర ప్రక్రియ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ఎంపికే ఫైనల్ ఇండ్లు మహిళల పేరిటే మంజూరు. లబ్దిదారులే సొంతంగా ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదన్నారు. నిరుపేదలకు తొలి ప్రాధాన్యత పేదరికమే ప్రామాణికంగా లబ్దిదారుల ఎంపిక లబ్దిదారుల ఎంపికలో ప్రత్యేక యాప్ దే కీలకపాత్ర, అందుకే ఇంత సమయం పట్టిందన్నారు. ఆధార్తో సహా అన్నివివరాలు యాప్ లో పొందుపరుస్తారన్నారు. 4 రాష్ట్రాలలోని ఇండ్ల నిర్మాణానికి సంబంధించి వివరాలు సేకరించి ముందుకు వెళ్తున్నామన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవు, లబ్దిదారుల ఇష్టం మేరకు ఇల్లు నిర్మించుకోవచ్చు కనీసం 400 చదరపు గజాలు తగ్గకుండా లబ్దిదారుడు ఇల్లు నిర్మించుకోవాలన్నారు. నాలుగు దశల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నిర్మాణ దశల వారీగా లబ్దిదారులకు చెల్లింపులు. పునాదికి లక్ష, గోడలకు లక్షా 25వేలు, శ్లాబ్కు లక్షన్నర, పూర్తయితే లక్ష రూపాయిల చొప్పున చెల్లింపు బ్యాంకు అకౌంట్ ద్వారానే చెల్లింపులు, కేంద్రం ఇచ్చే నిధులను తీసుకొని మిగిలిన మొత్తాన్ని రాష్ట్రం భరిస్తుందన్నారు. నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 3500 ఇండ్లు నిర్మించేలా చూస్తామని, ఇండ్లలో తప్పనిసరిగా వంటగది, బాత్రూం నిర్మించుకోవాలన్నారు. ప్రతి మండలంలో కనీసం ఒకరు లేదా ఇద్దరు ఎఈ లు ఉండేలా చర్యలు, 16 శాఖలకు చెందిన వారిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఒకే గొడుగు నీడన ఇంజనీర్ల పర్యవేక్షణలో ఇండ్ల నిర్మాణం జరిగేలా చర్యలు, ప్రభుత్వం తరపున 5 లక్షల సాయం ఇస్తాం, లబ్దిదారులు ఆర్ధిక పరిస్దితి బట్టి ఇంకా కట్టుకోవచ్చన్నారు. దేశంలో తెలంగాణ మాత్రమే ఇంతటి భారీ గృహ నిర్మాణం చేపట్టి, 5 లక్షల సాయం అందిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సుమారు 600 -800 ఇండ్ల నిర్మాణానికి కూడా సహకరిస్తామన్నారు. తొలి విడత గా సుమారు 28 వేల కోట్ల రూపాయిల వరకు కోట్లు ఖర్చు కావచ్చని, సుమారు 7,740 కోట్ల రూపాయిలను ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్లో కేటాయించామన్నారు. అవసరమైన నిధుల కోసం కేంద్రాన్ని కోరుతాం, నిధులను వివిధ మార్గాలద్వారా సమీకరిస్తామన్నారు. పునాది పూర్తయిన వెంటనే తొలివిడత నిధుల విడుదల, నిర్మాణాలు జరిగేలోగా మళ్లీ బడ్జెట్లో నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు. స్మార్ట్ కార్డుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక,

అర్హులైన వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తే మంచిదే. గ్రామ కమిటీలదే తుది ఎంపిక, నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్యకు త్వరలో పరిష్కారం , అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇండ్ల స్థలాలు లేనివారికి 2 వదశలో స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.

కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇస్తామని, ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే కరెంట్, రోడ్లు , డ్రైనేజ్ తదితర మౌళిక వసతులను ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు. గత ప్రభుత్వం మూసివేసిన హౌసింగ్ శాఖను పునరుద్దరించామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఎలాంటి భేషజాలకు పోవడంలేదన్నారు. కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటాం, ఏమీ ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తాం, మాకు ఇగోలు లేవన్నారు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రాన్ని ఇండ్లు అడగలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో నీళ్లు, కరెంట్ , డ్రైనేజ్ వంటి వసతుల్లేవు. మేము అవన్నీ కల్పించి లబ్దిదారులకు అప్పగిస్తున్నామని, 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో 19.36 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు.

## హామీల అమలు అట్టర్ ఫ్లాప్

**మొదటి పేజీ తరువాయి**

**'దుష్ప్రచారం మానుకోవాలి'**

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారం చేసిన వారి ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో రూ.వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపదలోనూ గత పదేళ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశు సంపదలోనూ గణనీయ వృద్ధి సాదించిందని తెలిపారు. తెలంగాణలో డిమాండ్కు తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు.



## ఇక అలల ప్రయాణం

**హైదరాబాద్, నవంబర్ 2( మనంన్యూస్):**

పర్యాటకులకు తెలంగాణ టూరిజం కార్తీకమాసం కానుక ఇచ్చింది. నాగార్జున కొండ, నందికొండ, సలేశ్వరం నల్లమల్ల అటవీ అందాల మధ్య సాగే అద్భుత ప్రయాణాన్ని ప్రారంభించింది. కృష్ణమ్మ అలలపై 120 కిలో మీటర్లు, 6 గంటలు ప్రయాణించే అద్భుత అవకాశాన్ని కల్పించింది.ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బోటు ప్రయాణం ప్రారంభం అయ్యింది. నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీకమాసం తొలిరోజు తెలంగాణ పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ.. నాగార్జునసాగర్ డ్యాంలో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృత స్థాయిలో వర్షాలు పడ్డాయి. దీంతో కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యామ్ వరకు గరిష్ట స్థాయిలో నిరుంది. దీంతో తెలంగాణ పర్యాటక శాఖ ఇవాళ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్ ) ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి.. మొట్టమొదటి రోజున తెలంగాణ తోపాటు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. నాగార్జున సాగర్ నుండి నందికొండ మీదుగా, ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంతాల అందాలను చూసేలా లాంచీ ప్రయాణం సాగుతోంది. మరొక టూరిజం ప్యాకేజీని కూడా అందుబాటులోకి తెచ్చింది. నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా నేడు అందుబాటులోకి తెచ్చింది. కొల్హాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు నేడు ప్రారంభించారు. శ్రీశైలం వరకు (120 కిలోమీటర్లు) 7 గంటల పాటు లాంచీ ప్రయాణం ఉంటుంది. ఈ లాంచీ ప్రయాణానికి పెద్దలకు 2 వేల రూపాయలు, పిల్లలకు 1,600 రూపాయల టికెట్ ధర నిర్ణయించారు. ఒకవైపు మాత్రమే. ఇది కేవలం జర్నీకి సంబంధించిన రుసుము మాత్రమేనని అధికారులు స్పష్టం చేశారు. శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్పోర్ట్ వంటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడిపిస్తారని టూరిజం ఆఫీసర్ కే. వెంకటరమణ వివరించారు.



# అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే సమగ్ర కుటుంబ సర్వే

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 2 (మనంన్యూస్)** అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే సమగ్ర కుటుంబ సర్వే అని, కామారెడ్డి డిక్లరేషన్ లో కుల గణన చేసి బీసీ రిజర్వేషన్ల సంఖ్య పెంచుతామని చెప్పామని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ లో శనివారం డిసిసి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వే అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4 న కుల గణన పై క్యాబినెట్ లో కరీంనగర్ బిడ్డ గా తీర్మానం పెట్టానని తెలిపారు. ఈ సర్వే నిరంజన్ చైర్మన్ గా ముగ్గురు సభ్యులతో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి,ప్లానింగ్ కమిషన్ కు అప్పగించిందన్నారు.ఈ సర్వేని టీచర్ల తో నిర్వహించాలని,రాష్ట్రంలో 80-90 వేల వరకు క్షేత్ర స్థాయి వరకు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరికీ 150 ఇల్లు వివరాలు సేకరిస్తారని 56 ప్రశ్నలతో ఒక ప్రశ్నపత్రం తయారు చేశామన్నారు.కరీంనగర్ జిల్లాలో 3 లక్షల 70 వేల ఇళ్లకు 2500 మంది సర్వే చేస్తార ని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ కార్యక్రమం చేపడతామన్నారు.కుల గణన మన బాడి కి ఎక్స్ రే లాగ ప్రజలకు న్యాయం చేయడానికి పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చేశామన్నారు.మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ,10 లక్షల ఆరోగ్య శ్రీ ,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాకపోతే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పిర్యాదు చేయాలని,ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని పేదలకు 3500 ఇల్లు ఇప్పించే బాధ్యత తమ ప్రభుత్వం పైన ఉందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణ కు ఏం తెచ్చారో తెలుపాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నామని,గురుకుల అద్దె బకాయిలు 50 శాతం చెల్లించామన్నారు.ఈ సమావేశంలో నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండితాజ్, పులి ఆంజనేయులు గౌడ్, మునిగంటి అనిల్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, మధు,చర్ల పద్మ, అబ్దుల్ రహమాన్, బోనాల శ్రీనివాస్, ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎం రాజేందర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెన్న రాజ మల్లయ్య, పులి కృష్ణ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కుర్రపోచయ్య, కర్ర రాజశేఖర్, పత్తి కృష్ణారెడ్డి, లతోపాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మండల/బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా/నగర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర కుల గణనలో ఓబీసీ గణన చేర్చడం అభినందనీయం

- కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు



**రంగారెడ్డి,నవంబర్ 02(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్న నేపథ్యంలో కేంద్రంలో ఓబీసీ గణన చేర్చాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ,బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న సామాజిక ఆర్థిక రాజకీయ కులగణన దేశానికి రోల్ మోడల్ గా కానుందని రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని అన్నారు. నవంబర్ 31 కల్లా కులగణను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ నుంచే యుద్ధం ప్రకటించడం అభినందనీయమని అన్నారు. తెలంగాణలో జరిగే కుల గణన అన్ని రాష్ట్రాలకు ఓ కనువిప్పు కావాలని అన్నారు. ఈనెల 5 , 6వ తేదీలో జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ కమిటీ అగ్రనేత రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఎవరు హాజరైన ఆయాసభలను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వక్కలంక శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# కేటీఆర్ పాదయాత్ర కు సంపూర్ణ మద్దతు

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



**రంగారెడ్డి,నవంబర్ 02(మనం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచాక పాలన కు చెరమ గీతం పాడాలనీ ప్రజల తరుపున ,ప్రజల గొంతుగా చేయబోయే పాదయాత్ర కు తన సంపూర్ణ మద్దతు ఉంటుంది అని మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆయన మాట్లాడుతూ మోసపూరిత 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏ ఒక్క హామీలు అమలు చేయలేదు అన్నారు. హైడ్రా పేరిట అమాయక ప్రజల పై బుల్డోజర్ లు పంపి వారి బతుకులను రోడ్డు పాలు చేసింది అని అన్నారు. మూసి ప్రక్షాళన పేరిట లక్ష ల కోట్లు దోసి ఢిల్లీ కి కప్పం కట్టేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది అని అన్నారు. గత 10 యేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో నీ అన్ని వర్గాల ప్రజలు సంతోషం గా ఉన్నారు అని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, ఉద్యోగస్తులు ఎవరు కూడా సంతోషంగా లేరు అని , ఇలాంటి సందర్భాల్లో కేటీఆర్ పాదయాత్ర చేయడం ప్రజల తరుపున ప్రభుత్వం పై పోరడడం ప్రజలందరూ మంచి నిర్ణయం అని స్వాగతిస్తున్నారు అని అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆశీస్సులతో తాను కూడా కేటీఆర్ పాదయాత్ర లో ఆసాంతం పాల్గొంటానని వెల్లడించారు.

# డిఈవో ను డిస్మిస్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్




**మిర్యాలగూడ,నవంబర్ 2 (మనం న్యూస్) :**రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నల్లగొండ విద్యాశాఖలో టీచర్ల అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం కొనసాగుతోందని... ఈ విషయమై డీఈవోను డిస్మిస్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. అక్రమ డిప్యూటేషన్లు, స్పౌజ్ బదిలీలపై... తప్పుడు రిపోర్ట్ పై సస్పెండ్ చేసిన టీచర్ల ను వారంలో డ్యూటీలో చేర్చుకున్న విషయమై శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానికంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి జగన్ నాయక్ తో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడారు. పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాల్సిన ఉపాధ్యాయులు అక్రమ డిప్యూటేషన్లతో మొక్కుబడి విధులు నిర్వహిస్తుండగా... అందుకు విద్యాశాఖ అధికారులు పూర్తిగా సహకరిస్తుండటం సరికాదన్నారు. అక్రమ డిప్యూటేషన్లకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, స్వామి, కళ్యాణ్, వెంకటేష్, కిరణ్, న్యూమాన్, ప్రసన్న, కవిత, కావ్య, నవదీప్ ఉన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట



**పెన్ పహాడ్, నవంబర్ 2 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ భక్తులచే నూతంగా నిర్మించిన ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం కన్నుల పండగగా ఘనంగా నిర్వహించారు. వేద పండితులైన ఇరువంటి శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో కొంతమంది భక్తులు అమ్మవారి దీక్షను స్వీకరించి అమ్మవారి విగ్రహ ఏర్పాటుకు, పూజా కార్యక్రమాలకు సిద్ధం చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు ఈ ఊరేగింపులో మహారాజుల కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదుపరి సాయంత్రం 6 గంటలకు వేద పండితులతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు నాగయ్య ధర్మపత్ని మహేశ్వరి,భక్తులు, మాలధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత గుండె పరీక్షలు నిర్వహించాలి

- కార్డియాక్ అరెస్టుతో వందల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి
- పౌరస్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్



**హుజూర్ నగర్,నవంబర్ 2,(మనం న్యూస్):** ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని అలాగే ప్రతి పౌరునికి గుండె పరీక్షలు విధిగా నిర్వహించి ప్రజల ప్రాణాలుకాపాడాలని జిల్లా పౌర స్పందన వేదిక ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం హుజూర్ నగర్ పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రతిరోజు వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్టుతో వందల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు,కనీసం ముందస్తు లక్షణాలు లేకుండా వస్తున్న హృద్రోగ మరణాలు అరికట్టాలంటే ప్రభుత్వమే బాధ్యతగా అన్ని గ్రామాలు,పట్టణాల్లో ఉచిత హృద్రోగ పరీక్షలతో పాటు బిపి,షుగర్ తదితర ముఖ్యమైన పరీక్షలు నిర్వహించి ప్రజల ప్రాణాలకు బాధ్యత తీసుకోవాలని కోరారు.గతంలో వయసు మీద పడిన వారికి అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మాత్రమే హార్ట్ స్ట్రోక్ లు సంభవించేవని,ముఖ్యంగా కరోనా తర్వాత వయసుతో సంబంధం లేకుండా భావి భారత యువత మృత్యువాత పడుతున్నారని,కొన్ని విశ్లేషణలు చెబు తున్నాయని అన్నారు.కరోనా వ్యాక్సినే కారణమని చెబుతున్నా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యంతో పాటు ఆర్థిక భారం కారణంగానే ప్రజలు పరీక్షలకు మొగ్గు చూపటం లేదని,ప్రభుత్వమే బాధ్యతగా ఆరోగ్య పరీక్షల నిర్వహణ జరిపితే మరణాల్ని నివారించే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన ఆరోగ్య పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ డివిజన్ పౌరస్పందన వేదిక అధ్యక్షులు శ్రీరాముల ఆంజనేయులు, పిన్నపు రెడ్డి వెంకటరెడ్డి,డివిజన్ ఉపాధ్యక్షులు నందిగామ రత్న కుమార్,కొప్పు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు



**చెవెళ్ల,నవంబర్ 02(మనం న్యూస్) :** పాఠశాల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారం మధ్యాహ్నం భోజన సమయంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం దేవునిఎర్రవల్లి ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ సభ్యులు సొంత నిధులు వెచ్చించి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనమును ఏర్పాటు చేశారు. ఈ ఉచిత భోజన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయించడం అభినందనీ యమని పేర్కొన్నారు.అక్షయపాత్ర భోజనం వల్ల విద్యార్థులకు పోషకాలు లభించడం లేదని ఎక్కడో దూర ప్రాంతాలలో ఉదయం చేసుకొని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని ఆ భోజనం రుచికరంగా లేకపోవడం వలన విద్యార్థులు ఎవరు కూడా ఇష్టంగా తినడం లేదన్నారు. విద్యార్థులు అనారోగ్యాల పాలు కాకూడదని స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలోచించి ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సామ రంగారెడ్డి , ఉపాధ్యక్షులు కరికె శ్రీనివాస్ , గ్రామస్తులు బేగరి అరుణ్ కుమార్, సామ విటల్ రెడ్డి, షింపుల మల్ రెడ్డి, కరిక మాణిక్యం, మాజీ సర్పంచ్ శ్యామలయ్య, జంగయ్య గౌడ్, సామ రాజిరెడ్డి, ఎదురె రమేష్, బుచ్చయ్య గౌడ్, ఈశ్వర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీ పాల్,రాజు , ప్రధానోపాధ్యాయులు రాములు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళనపై.. బిఆర్ఎస్ ద్వంద వైఖరి

- ప్రాజెక్టు డిపిఆరే కాలేదు 1,50 కోట్లు అని గులాబీ పార్టీ విష ప్రచారం
- పేట జిల్లాలో మూసి ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో మగ్గుతున్న 15000 కుటుంబాలకు విముక్తి
- పేద ప్రజల అంగీకారంతోనే హైడ్రా ప్రక్షాళన ముందుకు
- ఇల్లు కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్ రూమ్ కేటాయింపు
- గోదావరి జలాలతో లక్షల ఎకరాలకు త్రాగు సాగునీరు అందజేత
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి

**మూసి పునరుద్ధరణ పై అసెంబ్లీలో సీఎం స్పష్టం చేశారు**

**కాళేశ్వరం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసి 8 టిఎంసి నీళ్ల స్టోరేజీ లేదు**

**మిషన్ భగీరథ కాకతీయ పేరుతో 60 వేల కోట్లు ఖర్చు అంతా అవినీతి**



**సూర్యాపేట మనం ప్రతినిధి:** మూసి నది ప్రక్షాళన పై బిఆర్ఎస్ పార్టీ ద్వంద వైఖరిని అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విమర్శించారు శనివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు సృష్టించిన మూసీ నదిని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తామని స్పష్టం చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 7 లక్షల కోట్ల అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు సొమ్ము కట్టబెట్టాలని దీంతో బిఆర్ఎస్ నాయకులు రబ్బరు చెప్పులు వేసుకొని తిరిగిన వాళ్లు నేడు కోట్లు సంపాదించుకున్నారని ఎదవ చేశారు ప్రభుత్వం మిషన్ భగీరథ కాకతీయ పేరుతో వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసింది నిజం కాదని ప్రశ్నించారు గతంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మూసి మురికి నీటిని ఇచ్చిందని పదే పదే విమర్శించి ఇప్పుడు మాత్రం మూసి ప్రక్షాళన మీద మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలుగా పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని చెప్పుకొచ్చారు వీటిని చూసి బిఆర్ఎస్ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీలు అమలుపరిచే దిశగా మా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇప్పటికే రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నమాట ప్రకారమే రైతులందరికీ రుణమాఫీ చేసిందని ఇప్పటివరకు 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెలుతుందన్నారు

హైదరాబాద్ మహానగరాన్ని ప్రపంచ నగరంగా అభివృద్ధి చేస్తామని హైదరాబాదులో ఉన్న మూసినదిని ప్రక్షాళన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా మూసి ని ప్రభుత్వం అన్నారు బిఆర్ఎస్ నాయకులు పెద్దపెద్ద బంగ్లాలు కట్టించుకుని విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని 15వేల కుటుంబాలు మూసి నది పక్కన జీవిస్తున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిందని వారిని ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా డబుల్ బెడ్ రూమ్ కేటాయించామని 1950లో మూసినదిని మంచినీటిగా వాడేవారని గుర్తు చేశారు రాను రాను మూసినది దగ్గరికి రావడానికి జనం ఇబ్బందులు పడుతున్నారని ఇండస్ట్రియల్ వ్యర్థాలతో నీటిని వాడుకునే వీల్లేకుండా పోయిందని తెలిపారు ప్రతిపక్ష నాయకులు హరీష్ రావు,కేటీఆర్ ఎన్ని కుట్రలు చేసినా మూసినదిని ప్రక్షాళన చేసి తీరుతామని చెప్పారు మూసీ నది ప్రక్షాళన గురించి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పష్టం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు ప్రక్షాళనకు సంబంధించి ప్రభుత్వ యంత్రాంగం డిపిఆర్ తయారు చేయలేదు కానీ గులాబీ పార్టీ మాత్రం 1,50,000 కోట్లు అని విష ప్రచారం మొదలుపెట్టిందన్నారు ఒక సూర్యాపేట జిల్లాలోనే మూసి మురికి లో ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ కింద సుమారు 15 వేల కుటుంబాలు మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు పేద మధ్యతరగతి ప్రజల అంగీకారంతోనే హైడ్రా ముందుకెళ్తుందని చట్టానికి విరుద్ధంగా ఎలాంటి కూల్చివేతలు హైడ్రా చేపట్టబోదని దీనిపై పేద ప్రజలను ప్రతిపక్ష నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు పేద మధ్య తరగతి ప్రజల అంగీకారంతో వారికి డబల్ బెడ్ రూమ్ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని బదులిచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడపల్లి నుండి మూసి పరివారహ ప్రాంతాలన్నీ పాదయాత్ర చేస్తానికి సిద్ధంగా ఉన్నారని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధమ్మ అని సవాల్ చేశారు గోదావరి జలాలతో జిల్లాలోని రైతన్నలకు లక్షల ఎకరాల కు సాగునీరు.. అదేవిధంగా ప్రజలకు త్రాగునీరు కాంగ్రెస్ ప్రభుత్వం

అందించబోతుందని చెప్పుకొచ్చారు ఈ సమావేశంలో కౌన్సిలర్లు వెలుగు వెంకన్న షఫీ ఉల్లా సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ డాక్టర్ గట్టు శ్రీను పిల్లల రమేష్ నాయుడు జ్యోతి కరుణాకర్ యాట ఉపేందర్ వెంకన్న బైరబోయిన శ్రీను నిమ్మల వెంకన్న వల్దాస్ దేవేందర్ తండు శ్రీను కోటి తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు ఆదర్శం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్


- కాంగ్రెస్ ఓబీసీ నేత తంగెళ్ల కృష్ణమోహన్
- ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, నవంబర్ 2 (మనం న్యూస్)** జమ్మికుంట పట్టణంలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను ఓబీసీ నేత తంగేళ్ల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి వాడలో గల శివాజీ విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ, విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసి విద్యార్థుల సంక్షేమ కోసం పని చేసిన యువ నాయకుడు బల్మూరి వెంకట్ అని ఆయన అన్నారు. ఎక్కడ సమస్య ఉన్న అక్కడ తాను ఉండి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడంలో బల్మూరి వెంకట్ కు సాటి ఎవరూ లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో జరిగినా అన్యాయాలను ఎండగట్టి ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తేవడానికి తన వంతు ప్రయత్నం చేసిన యువ నాయకుడు వెంకట్ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది అనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ బల్మూరి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీని నమ్ముకున్న వారికి మంచి రోజులు వస్తాయని ఆయన తెలిపారు. అనంతరం జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, బల్మూరి వెంకట్ కు మంచి భవిష్యత్తు ఉందని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని పార్టీలో సముచిత స్థానం కల్పించిన అధిష్టానానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు తంగేళ్ల కృష్ణమోహన్ మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం కొండరాజు ఉడత రమేష్ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాస్టర్ మోజెస్ ఐజయ్య మృతి

- ప్రార్థివ దేహానికి పూల మాల వేసిన క్రైస్తవ నాయకులు

**సూర్యాపేట మనం ప్రతినిధి:** సూర్యాపేట రూరల్ మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలోనీ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ - సీనియర్ పాస్టర్ మరియు సంఘకాపరి రెవ డా. సి. మోజెస్ ఐజయ్య శనివారం మృతి చెందారు ఈ సందర్భంగా ఆయన ప్రార్థివ దేహానికి పూల మాల వేసిన సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ నాయకులు, పాస్టర్స్ విశ్వాసులు.సూర్యాపేట



జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఘనంగా నివాళులర్పించారు.

నివాళులర్పించిన వారిలో తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఇరుగు సంసోన్,పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్,చార్లెట్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,పట్టణ ప్రధాన కార్యదర్శి పాస్టర్ ధరవత్ లాకు నాయక్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిన ఎర్రజెండాని తుది శ్వాస వరకు మోసిన పాశం నరసయ్య

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి




**హుజూర్ నగర్,నవంబర్02,(మనం న్యూస్):** ఎత్తిన ఎర్రజెండాని తుది శ్వాస వరకు మోసిన వ్యక్తి పాశం నరసయ్య అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ పాశం నరసయ్య సంస్కరణ సభ కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు నాగరపు పాండు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిథి గా పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎర్రజెండా నీడలోనే ప్రజా పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మిన వ్యక్తి పాశం నరసయ్య అని ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ నిర్వర్తించినటువంటి అనేక ప్రజా పోరాటా ల్లో పాల్గొని ఎంపీటీసీగా గెలిచి పట్టణ అభివృద్ధిలో తాను భాగస్వామ్యం అయి రైతు పంటకి గిట్టుబాటు ధర కొరకు పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు చెందాలంటు వ్యవసాయ కూలీలకు తగిన కూలి దక్కాలని పేదలకు మెరుగైన వైద్యం అందాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరంతరం పోరాడిన యోధుడు పాశం నరసయ్యని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్,సిపిఐ నాయకులు మాట్లాడుతూ పాశం నరసయ్య స్ఫూర్తి పొందే విధంగా పేద ప్రజలకు సమస్యల పరిష్కారం కొరకై నాయకత్వం వహించారని అన్నారు.భవిష్యత్తు లో వారిని స్ఫూర్తి తీసుకొని ఐక్య ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామని పిలుపు నిచ్చినారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యరగాని నాగన్న,పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు,గొట్టె రామయ్య, మామిడి వెంకటేశ్వర్లు,పారేపల్లి శేఖర్ రావు,నెమ్మది వెంకటేశ్వర్లు,యల్లావుల రాములు,రామరాజు,వీర బాబు,పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,శీలం శ్రీను,ఎస్ కే యాకూబ్,అనంత ప్రకాష్,నగేష్, సైదులు,హుస్సేన్, పలు ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# పగలు...పంతాలతో సాధించిదేమిటి?

- ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం
- గత పాలనలో ప్రోటోకాల్ పాటించలే
- కమీషన్లకు కక్కుర్తి పడి కేంద్ర నిధులను డైవర్ట్ చేశారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- రూ.25 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన




**కరీంనగర్ బ్యూరో,నవంబర్23( మనంన్యూస్)** ''పగలు, పంతాలు, రాజకీయ కక్షలతో సాధించేదేమీ లేదు. కార్యకర్తలు కొట్టుకోవడం, గొడవలు పడటం తప్ప. ఎన్నికల వరకే రాజకీయాలు. ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చేసుకుందాం. ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం''...అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా దారి మళ్లించిందని మండిపడ్డారు. కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయలేదని, అధికారులను కూడా పనిచేసుకోనివ్వలేదని అన్నారు. శనివారం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ.25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా నేతలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేయడాన్ని గమనించిన బండి సంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత బీఆర్ఎస్ పాలనలో ప్రోటోకాల్ పాటించలేదని తెలిపారు. నిబంధనలు పాటించకుండా అధికారులను కూడా పని చేయకుండా ఒత్తిడి తెచ్చారని అన్నారు. గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందని తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలన్నదే తమ అభిమతమని పేర్కొన్నారు. రూ.25 కోట్ల నిధులను మల్యాల నుండి కాచారం వరకు డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ , నితిన్ గడ్కారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు,కార్యకర్తలు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం

- జూ కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 2 (మనం న్యూస్ )** అలసటను దూరం చేస్తూ మానసిక దృఢత్వాన్ని అందిస్తూ, నిత్య నూతన ఉత్సాహాన్నిచ్చే యోగలో జిల్లాలోని ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా శిక్షణ వచ్చే నూతన సంవత్సరం నుండి నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.జిల్లా క్రీడలు యువజన శాఖ, యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని నేటి సమాజంలో వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం,యోగా చేయడం తప్పనిసరి అన్నారు. తనకు యోగా అంటే అమిత అభిమానమని అవకాశం ఉంటే క్రీడాకారిణీగా, కనీసం జట్టుకు మేనేజర్ గానైనా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఉందని అభిలాషించారు. 30 ఏళ్ళ వయసు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయాలేదో, ఏమి చేయలో యోగా చెబుతుందన్నారు. పాఠశాలలు, ఇళ్లలో పిల్లలు కేవలం ధ్యానానికే పరిమితం కాకుడదని, యోగాతో అనంత ప్రతిభ సొంతం చేసుకోవాలన్నారు. చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు చూస్తే ఆనందం, గర్వంగా ఉందన్నారు. వీరిలో ఎముకలు , కండరాలు ఉన్నాయా అనే సందేహంతో రబ్బర్ బాండ్ లా సాగుతూ చేసిన యోగాసనాలు చిన్నారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఇటీవల జరిగిన జాతీయస్థాయిలో జిల్లాకు చెందిన దీపక్ కు స్వర్ణ పథకం సాధించిన స్ఫూర్తితో జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలన్నారు .అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నవ్వడం కూడా యోగాలో ఒక భాగమని తెలిపారు, కరోనా సమయంలో యోగా చేయడం వలన చాలామంది ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్నారని మరో అతిథి అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి సుధాకర్, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్ నెహ్రు యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్దన్ రెడ్డి, కోచ్ లు వి కిష్టయ్య రామకృష్ణ, మల్లేశ్వరి, ఉప్పాల శ్రీనివాస్ ఆనంద్ కిషోర్ బి సుష్మ ప్రశాంత్ కోటేశ్వరరావు ప్రవీణ వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య శ్రీనివాస్ నారాయణ ఉపాధ్యాయులు సహ క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 300 మంది ఉద్యోగస్తులు క్రీడాకారులు 8-17, 17-21, 21-30, 30-50, 50+ వయసు విభాగాపు పోటీల్లో పాల్గొన్నారు. సమావేశానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ పోటీలో విజేతలకు కలెక్టర్ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.



## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ స్టేట్ కమిషన్ జె. శ్రీనివాసరావు

**వేములవాడ (మనం న్యూస్):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తీక మాసం ప్రారంభం కావడంతో స్టేట్ కమిషన్ (ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్ రైట్స్) చైర్ పర్సన్ జె. శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేసినారు. వారికి ఆలయ పర్యవేక్షకులు బి. తిరుపతిరావు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పిఆర్వో ఎడ్ల శివ సాయి, వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయండి

– ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాదిగ

**చేవెళ్ల, నవంబర్ 02(మనం న్యూస్) :** తుక్కుగూడలో ఈనెల 6వ తేదీన నిర్వహించ తలపెట్టిన మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని తెలిపారు. తుక్కుగూడలో నీ శ్రీకాళహస్తి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10:30 నిమిషాలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు సభ విజయవంతం చేయడానికి కార్యచరణ చేపట్టాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గం లోని ప్రతి మండలం నుండి మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 02 (మనంన్యూస్):** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని,ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు,దొడ్డ రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 175 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, నేడు మరో 73 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఖీమ్యా నాయక్, డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి ఎస్. ఓ. వసంత లక్ష్మి ,డి సి ఓ రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఆకస్మికంగా తనిఖీ

విద్యార్థినులతో పాఠ్యాంశాలు చదివించిన కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 02 (మనం న్యూస్):** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)నీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు కొనసాగుతూ ఉండగా తరగతి గదుల్లోకి వెళ్లి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు 8వ తరగతిలో ఇంగ్లీషు పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయురాలు బోధిస్తుండగా తరగతి గదిలో కలెక్టర్ కూర్చుండి పరిశీలించారు. పలువురు విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సోషల్ తదితర అంశాలపై పట్టు సాధించేలా ప్రతిరోజు చదివించడం రాయించడం చేయాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పావని కి సూచించారు.



## నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యం

ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్ రావు

**కరీంనగర్ టౌన్,నవంబర్2 (మనంన్యూస్):** దేశంలో పేదరికంతోపాటు నిరుద్యోగ సమస్య తీవ్రంగా మారిందని, ఎమ్మెల్సీగా నన్ను గెలిపిస్తే నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మైత్రి హోటల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పాలకులు సరైన విధంగా చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో మానవ వనరులు ఉన్నాయని తెలిపారు. కానీ అభివృద్ధి మాత్రం లేదని తెలిపారు. దానికి కారణం సరైన విధంగా విద్యా వ్యవస్థ లేకపోవడం, స్కిల్ డెవలప్మెంట్ ను ప్రోత్సహించకపోవడమే కారణమని తెలిపారు. ప్రభుత్వ రంగంలో వేలల్లో ఉద్యోగాలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ వంటి రంగాలలో ఉద్యోగాలు అనేకం ఉన్నాయని చెబుతున్నప్పటికీ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్సీగా నిలబడేందుకు ముఖ్య కారణం కూడా పెద్దల సభలో తన వంతుగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు బలంగా నాపై నమ్మకం ఉంచారని తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ బి ఎన్ రావు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం సంతోషకరమని తెలిపారు. డాక్టర్ల నుంచి ఇప్పటివరకు ఎవరు ఎమ్మెల్సీగా బరిలో నిలబడలేదని, మొదటిసారిగా బి.ఎన్.రావు రావడం అభినందనీయమని వివరించారు. సమస్యల పరిష్కారానికి తన వంతుగా పోరాటం చేయడంలో ఎప్పుడు ముందుంటారని చెప్పారు. ఇప్పటికీ బి ఆర్ఎస్ పార్టీలో కొనసాగుతు న్నారని, ఇలాంటి వ్యక్తికి పార్టీ నుంచి టికెట్ ఇస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మేనిఫెస్టో ఆవిష్కరించారు.

# కార్పొరేషన్లో ఊడ్చేదెట్లా?

- కార్మికుల ఆవేదన
- మూడు నెలలుగా చీపుర్లు అందించని అధికారులు
- సొంత డబ్బులతో కొనుగోలు చేస్తున్న వైనం
- అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్న జవాన్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ (మనం న్యూస్):** ప్రతీ రోజు నగరాన్ని శుభ్రం చేసే కార్మికులు ఊడ్చేందుకు చీపుర్ల కొరతతో తీవ్ర ఇబ్బం ది ఎదుర్కొంటున్నారు. నగరంలోని ప్రతీ డివిజన్లో వేకువ జామున చీపుర్లు చేతపట్టుకుని నగరాన్ని శుభ్రం చేసే కార్మికులు మాకు చీపుర్లు అందించండి అని వేడుకుంటున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారుతోంది. చీపుర్లు అందించాలని అ డిగితే బెదిరింపులకు పాల్పడుతు న్న అధికారుల తీరుతో కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులను అడి గి అడిగి విసిగెత్తిన కార్మికులకు చివరకు సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణిలో మాకు న్యాయం చేయండి అంటూ విన్నవించుకున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు ఉన్నాయి. శానిటేషన్ విభాగం లో 1021 మంది కార్మికులు పని చేస్తున్నారు. మిగితా విభాగాల్లో కలిపి మొత్తం 1 5 వందల మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజు ఒక్కో డివిజన్లో 11 మంది కార్మికులు రోడ్లను శుభ్రం చేస్తారు. వారికి కనీసం ఊడ్చేందుకు చీపుర్లు ఇవ్వ డం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు నాలుగు మాత్రమే చీపుర్లు ఇస్తున్నాని,అవి 15 రోజుల్లోనే పాడైపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. మళ్లీ చీపుర్లు తేవాలని అడిగితే జవాన్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు భయభ్రాంతులకు గురిచేస్తున్నార ని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు.

### స్మశానంలో పనులు...

కార్పొరేషన్ కార్మికులు స్మశానంలో ఇప్పటి వరకు విధులు నిర్వహించిన దాఖలాలు లేవు. గతంలో స్మశానవాటిలో విధులు నిర్వహించేందుకు టెండర్లు పిలిచేశారు. ప్ర స్తుతం ఆ పద్ధతిని పక్కనపెట్టి కొత్తగా కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎ వారిని స్మశానంలో విధులు వేయడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. దీ ంతో జ్వరాలు, వాంతులు చేసుకోవడంతో విధులు సెలవులు పెట్టాల్సిన పరిస్థితి నె లకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా టెండర్లు పిలిచి స్మశానంలో పనులు నిర్వహించుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

### అధ్వానంగా చెత్త తరలింపు వాహనాలు..

కార్పొరేషన్ పరిధిలో ప్రతీ రోజు వేల టన్నుల చెత్తను తరలించాల్సి ఉంటుంది. ఆ చెత్తను తరలించే ట్రాక్టర్లు. ఆటోల టైర్లు అరిగిపోయి రోడ్లపై పగిలిపోతున్నాయి. ఈ విషయమై రెండు నెలల క్రితం కార్మికులు సమ్మె చేయగా 15 రోజుల్లో సమస్యన ఏ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు నెరవేరలేదు. అధికారులను ఈ విషయం అడిగితే పట్టించుకోవడం లేదని కార్మికులు, వాహన డ్రైవర్లు ఆవేదన వెలిబుచ్చుతున్నారు.

### ప్రజావాణిలో దరఖాస్తు...

కరీంనగర్ కలెక్టరేట్ గత సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మున్సిపల్ కాంట్రా క్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించా లని కార్మికులు విన్నవించారు. ఏరియల్స్ పెండింగ్లో ఉన్నాయని, స్మశానంలో విధ ఎలు కేటాయిస్తున్నారని, చెత్త తరలింపు వాహనాలు సరిగ్గా లేవని ఈ సమస్యను వెంటనే తీర్చాలని అందులో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బ మ్మిడి శ్రీనివాస్ రెడ్డి, దావు రాజమల్లయ్య, గాలి శ్రీనివాస్, పారునంది ఎల్లయ్య, సమస్మయ్య, రాజేందర్, రవీందర్ పాల్గొన్నారు.



# కుల గణన సర్వే విజయవంతం చేయాలి

- సర్వేతో బిసిల సమస్యలకు లభించనున్న పరిష్కారం
- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి



**సిద్ధిపేట, నవంబర్ 2 (మనం న్యూస్ ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన బిసి కుల గణ సర్వేను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి అన్నారు. సిద్ధిపేటలోని డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ, చెరు ఎల్లు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బిసి కులగన సర్వేలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వార్డు అధికారులతో కలిసి సర్వేలో పాల్గొనాలని అన్నారు. బీసీ కుల గణన్ సర్వే ద్వారా బీసీలందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశారని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కులగన సర్వే ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బీసీ కులాలపై వారి కులవృత్తులు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అనేక అంశాలపై సర్వే ద్వారా తెలుస్తుందని అన్నారు. గతంలో బీసీ కులగనకు ఎన్నో కమిషన్ లు వేసినా ఫలితం శూన్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి సాహోసపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు నష్టపోకుండా చూడాలి



- కుల గణనతో నష్టపోనున్న విద్యార్థులు
- త్వరిత గతిన సర్వేకు చర్యలు
- పిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ

**సిద్దిపేట, నవంబర్ 2 (మనం న్యూస్ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేను విజయవంతం చేసి ప్రభుత్వానికి సహకరిస్తామని కానీ కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే ఇవ్వడం, మూడు వారాలపాటు మధ్యాహ్నం నుండి ప్రాథమిక పాఠశాలలు మూసి ఉపాధ్యాయులకు గణనకు కేటాయించడంతో ప్రాథమిక స్థాయిలో విద్యావ్యవస్థకు తీవ్ర నష్టం జరుగుతుందని సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి ప్రధాన కార్యదర్శి ఆదరాశి పల్లి శశిధర్ అన్నారు. శనివారం వారు సిద్దిపేటలో విలేకర్లతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు నష్టం జరగకూడదని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు డ్యూటీలు వేయకపోవడం జరిగిందని అయినా మూడు వారాలపాటు ప్రాథమిక పాఠశాలలు ఒంటిపూట నడిస్తే తల్లిదండ్రులకు తప్పుడు సంకేతాలు ఇచ్చిన వారం అవుతామని కాబట్టి అందరూ ఉన్నత, ప్రాథమిక అందరు ఉపాధ్యాయులను వినియోగించుకొని నాలుగైదు రోజుల్లో సర్వే పూర్తి చేస్తే విద్యార్థులకు విద్యావ్యవస్థకు నష్టం జరగకుండా ఉంటుందని ఇంద్రసేనారెడ్డి శశిధర్ తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను ఎన్నికల విధులకు తప్ప మరేవిధులకు వినియోగించరాదని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణలలో పాల్గొనడానికి ఉపాధ్యాయులమంతా సిద్ధంగా ఉన్నామని కానీ విద్యార్థులకు నష్టం కలగకుండా సర్వే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఒక ఎన్యుమరేటర్ కు 150 నుండి 170 వరకు ఇల్లు కేటాయిస్తున్నారని అలాకాకుండా రెండవ శనివారం ఆదివారం సోమ మంగళవారాలు నాలుగు రోజులపాటు వరసగా కేటాయిస్తే అందులో రెండు రోజులు సెలవులు ఉంటాయి రెండు రోజులు వనిదిలాల మాత్రమే కోల్పోయి సర్వే విజయవంతంగా పూర్తి అవుతుందని ఇంద్రసేనారెడ్డి శశిధర్ లు ప్రభుత్వాన్ని కోరారు.

# రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు చేయండి

- అకాల వర్షాల నుంచి రైతన్నలను ఆదుకోండి
- బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్, నవంబర్ 2(మనం న్యూస్ ప్రతినిధి):** సోమవారంలోపు ధాన్యం కొనుగోలు చేసి, అకాల వర్షాల నుంచి రైతన్నలను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం తూకం చేశామన్నారు. రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కొబ్బరికాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాదని త్వరితగతిన అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకొని సోమవారం లోపు ధాన్యాన్ని తూకం వేసి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేదంటే టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# స్వచ్ఛంద సంస్థల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



**సిద్దిపేట అర్బన్, నవంబర్ 2(మనం న్యూస్):** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతోపాటు, స్వచ్ఛంద సంస్థలు అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో ఎల్లంకి శ్రీనివాస రెడ్డి సూచించారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కటూరులోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వశిష్ఠ పరంపర గోకులాశ్రమం వారు అందించే పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని చెప్పారు. విద్యార్థుల సంక్షేమానికి, వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, అదేవిధంగా ఇతర స్వచ్ఛంద సంస్థల వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. ఈ మేరకు వశిష్ట పరంపర గోకులాశ్రమం వారి సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ముంద్రాతి రమేశ్, పాకాల రాజయ్య, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు వానాకాలం దాన్యం కొనుగోలు చేయాలి



**మహబూబ్ నగర్ బ్యూరో, నవంబర్ 2 (మనం న్యూస్):** జిల్లాలోని రైస్ మిల్లర్లు వానాకాలం సీజన్ దాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములై సహకరించాలని,రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఎన్.ఐ.సి సమావేశ మందిరం లో రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించి ధాన్యం కేటాయింపు,బ్యాంక్ గ్యారంటీ గురించి మిల్లర్లకు వివరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ పౌర సరఫరాల శాఖ డి.ఎం.కు సమర్పించాలని అన్నారు. మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి జి. ఓ 27 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని అన్నారు.ప్రభుత్వం మిల్లర్ల సంక్షేమం దృష్ట్యా మిల్లింగ్ చార్జీలను సన్న రకం కు 40 శాతం,దొడ్డు రకం కు 30 శాతం పెంచినట్లు తెలిపారు. మిల్లర్ లు ప్రభుత్వ ధాన్యం 50 శాతం మిల్లింగ్ చేస్తేనే ప్రైవేట్ ధాన్యం 50 శాతం మిల్లింగ్ చేయుటకు అనుమతి నివ్వడం జరుగుతుందని, ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు నెం. 25 జారీ చేసినట్లు తెలిపారు. మిల్లర్ లు సి.ఎం.ఆర్ డెలివరీ పూర్తి చేసిన వెంటనే బ్యాంక్ గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్,జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో మల్లన్న ఆలయ భూములు

## అధికార పార్టీ అండదండలతో డబ్బుల వసూళ్లు



**కొమురవెల్లి, నవంబర్ 2 (మనం న్యూస్):** శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలోని దేవాలయ భూములలో అక్రమంగా హోటళ్ళు వెలిసాయని, ఆలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని భారతీయ జనతా పార్టీ మండల కమిటీ నాయకులు ఆరోపించారు. శనివారం మల్లికార్జున దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి బుద్ధి శ్రీనివాస్ కు, తహసిల్దార్ కు ఈ మేరకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు మాట్లాడుతూ దేవాలయ భూములలో అక్రమంగా కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో కొమరవెల్లి మల్లన్న భూములను కబ్జాలకు పాల్పడుతూ హోటల్లు నడుపుతు మరి కొంత మంది కిరాయిలు వసూలు చేస్తున్నారన్నారు. అధికారులను ప్రలోభాలకు గురిచేస్తూ మల్లన్న ఆలయ భూములు అన్యాక్రాంతనికి గురవుతున్నా ఇంత జరుగుతున్నా కూడా మల్లన్న ఆలయ అధికారులు భూములను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న ఆలయం ప్రస్తుతం ఉన్న ఈఓ రిటైర్మెంట్ కు దగ్గర ఉండడంతో ఇన్చార్జి ఈవోగా కొనసాగుతున్నాడు మల్లన్న ఆలయ అధికారులు మల్లన్న భూములను కాపాడలేక పోతున్నారని, వెంటనే మల్లన్న ఆలయానికి పర్మనెంట్ ఈఓను నియమించాలని డిమాండ్ చేశారు. ఆలయంలో కొంతమంది అధికార పార్టీ అండ దండలతో వారి సొంత నిర్ణయాలతో ఆలయంలో చలమని అవుతున్నారు ఇప్పటికైనా మల్లన్న ఆలయంలో జరిగే అక్రమాలను ఆలయ భూములను కాపాడకపోతే త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఓబిసి గీత, సెల్ కన్వీనర్ ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య, మండల ఉపాధ్యక్షులు జనగామ తిరుపతి గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సానాది కర్ణాకర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు బచ్చలి రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తడకపల్లి కనకయ్య, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నరేడ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాకాళికి మహాపూజలు



**పటాన్‌చెరు, నవంబర్ 2(మనం న్యూస్):** నవరాత్రుల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. కోల్ కత్తాలో దుర్గా మాత విగ్రహాలను ఏర్పాటు చేస్తే.. మైసూరులో తొమ్మిది రోజుల పాటు ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తారు. అలాగే సంగారెడ్డి జిల్లా పటాన్చెరులోని గౌతంనగర్లో దేవి మహాకాళి మాత విగ్రహం దీపావళిన ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు ఒడిస్సా వాసులు. మహాకాళి పూజా కమిటీ హెడ్ మండపం పూజ అద్యాశుడు ఒడిస్సా చెందినా ప్రహల్లాద్ సాహూ, ప్రఫుల్ల కుమార్ జెనా రోజు ప్రత్యేక పూజలో నిర్వహిస్తారు. బీజేపీ పటాన్చెరు 113వ డివిజన్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్, హైదరాబాద్ పెన్సిల్ ఆర్టిస్ట్ కార్తీక్ ముదిరాజ్ వారి కుటుంబంతో సహా కాళికాదేవి మాత పూజలో పాల్గొన్నారు. అనంతరం చిట్ల కుందన్ ముదిరాజ్ మట్లాడుతు, భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలన్నారు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని మన పురాణాలూ చెప్పిన సత్యం చెబుతున్నాయన్నారు. దేశ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గా యుగ పురుషుడు వారి నేతృత్వం లో నిరంతర సేవలు దేశ దేశాలు గుర్తిస్తున్నాయని, అలాగే ఆ తల్లి దీవెనలు మన మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలో మన జిల్లా కూడా ప్రగతివైపు అడుగువేస్తుంది, కుందన్ ముదిరాజ్ అన్నారు. అమ్మవారి ప్రత్యేక పూజలో శ్రీ మా కాలీ పుజా కమిటీ హెడ్- ప్రహల్లాద్ సాహూ, విజయ్ జేనా, దుర్భ చంద్ర మల్లిక్,ప్రఫుల్ల కుమార్ జెనా, మనోరంజన్ ధాష్ పాల్గొన్నారు.



# ఇబ్బందులు లేకుండా దాన్యం సేకరణ నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో, నవంబర్ 2 (మనం న్యూస్):** రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వానాకాలం 2024-25 పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమావేశానికి ఆయా శాఖల అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు,కొనుగోలు కేంద్రాల ఇంఛార్జి లు, సహకార శాఖ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ లకు ధాన్యం కొనుగోలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే అంతవరకు పకడ్బందీగా పర్యవేక్షణకొనసాగాలించాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్లైన్లో వివరాలు నమోదు కోసం ట్యాబ్ లు సమకూర్చుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం,టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలును నిరంతరం పర్యవేక్షించి ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. గ్రిడ్ ఏ రకానికి క్వింటాల్ కు 2320 రూ.లు,సాధారణ రకం 2300 మద్దతు ధర కు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.సన్న రకం ధాన్యం కు ప్రతి క్వింటాల్ కు అదనంగా 500 రూ.లు చెల్లించ నున్నట్లు తెలిపారు

నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలు 500 రూపాయలు బొనస్ చెల్లిస్తున్నందున ధాన్యం సేకరించి చే విషయంలో జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారుల పై ఉందన్నారు.

రైతులకు కొనుగోలు చేసిన వెంటనే 48 గంటల్లో రైతుల ఖాతాల్లో చెల్లింపులు చేయాలని అన్నారు.రైతుకు నిర్ణీత నాణ్యతా ప్రమానాలు మేరకు ధాన్యం తీసుకు వచ్చేలా అవగాహన కలిగించాలని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డి.అర్.డి. ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం.విక్రమ్,జిల్లా సహకార అధికారి శంకరా చారి,అడిట్ అధికారి టైటస్ పాల్ ,మార్కెటింగ్ అధికారి బాల మణి ,అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

- సర్వేతో బీసీ వర్గానికి మేలు
- ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, నవంబర్ 2 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన బిసి గణన వాగ్దానంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా సమగ్ర ఇంటింటి కుటుంబ కుల గణన సర్వేలో భాగంగా సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ భవన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం ఎమ్మెల్యే డ్కాక్టర్, పి. సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాట మీద నిలబడి కులగణన చేపట్టిందని అన్నారు. బీసీ గణనతో బీసీ వర్గానికి పేద , మధ్యతరగతి కుటుంబలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అందుకు ప్రభుత్వం కుటుంబ సభ్యుల వివరాల కోసం ఒక సర్వే ఫారంలో కుటుంబ సభ్యుల వివరాలు ఇందులో పొందుపార్చాలని అన్నారు.

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, లాంటివి కులగణన చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి సర్వే ఫ్యారంను విడుదల చేసారు. ఈ కార్యక్రంలో నీలం మధు ముదిరాజ్, మెదక్ పార్లమెంటు ఇన్చార్జి, బురగడ పుష్ప, నగేష్ కురుమ, తహేర్ అలి, మండల నాయకులు యాదవ రెడ్డి, జై రాజ్,శ్రీకాంత్, అంజయ్య, ఎన్ రవి, గుండె రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు

# ఏర్పాట్లు పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- ప్రాథమిక టీచర్లను ఎన్యుమరేటర్ లుగా నియామకం
- నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి
- ఇంటింటి సర్వే సన్నద్ధత, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో):** ఖమ్మం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎం.ఈ.ఓలు, సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా ఇంటింటి సర్వే సన్నద్ధత పై, ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రాథమిక పాఠశాల టీచర్లను ఎన్యుమరేటర్ లుగా వినియోగించాలని, ప్రాథమిక పాఠశాలలు ఉదయం ఒక పూట మాత్రమే పని చేయాలని, మధ్యాహ్నం నుంచి టీచర్లు ఎన్యుమరేషన్ లో పాల్గొనేలా చూడాలని అన్నారు. సెలవు రోజుల్లో పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ జరిగేలా ఉండాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లను మండలాల వారీగా 10 శాతం రిజర్వ్ తో సహా వెంటనే నియమించి, వారికి శిక్షణ అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఒక రిజర్వ్ బృందం ఉండాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ తన పరిధిలో 150 ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూసి, ఇంటి పైన స్టిక్కర్ అతికించాలని, హౌస్ లిస్టింగ్ ప్రక్రియతో స్టిక్కరింగ్ కూడా జరగాలని అదనపు కలెక్టర్ సూచించారు. నవంబర్ 5 నాటికి హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 6, 7 తేదీలలో రెండవ దఫా ఎన్యుమరేటర్ లకు, డేటా ఎంట్రీ బృందాలకు శిక్షణ నిర్వహించాలని అన్నారు. ఒక సూపర్ వైజర్ పరిధిలో కనీసం 3గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు నియమించాలని , అవసరమైన పక్షంలో స్థానికంగా ఉన్నవారిని ఎంపిక చేసుకోవాలని ఆదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న సరిహద్దు మండలాల పరిధిలో చెక్ పోస్టుల వద్ద అధికారులకు డ్యూటీలు కేటాయించాలని అన్నారు.

**పత్తి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి**

జిల్లాలో 5 మండలాల పరిధిలో ఉన్న 9 పత్తి కొనుగోలు కేంద్రాలను సంబంధిత తహసిల్దార్ లు సందర్శించి రిపోర్ట్ అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఓపెన్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలు ఉండేలా జిల్లా మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గన్ని సంచుల లభ్యత పరిశీలించి అవసరమైన గన్ని సంచులు ఆర్డర్ పెట్టాలని అన్నారు.ధాన్యం కొనుగోలు, ఎన్యుమరేషన్ లో ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సిపిఓ ఏ. శ్రీనివాస్, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నియోజకవర్గ ఇన్చార్జి అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, ఎంపీఓలు, ఎం.ఎస్.ఓ. లు, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ

**కారేపల్లి , నవంబర్ 2 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శనివారం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి, డి ఎల్ పి ఓ రాంబాబు, మండల ప్రత్యేక అధికారి కే నవీన్ బాబు పలు అంశాలను గూర్చి ఎన్యుమరేటర్లకు అవగాహన కల్పించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈనెల మూడో తేదీ నుంచి గ్రామాల వారీగా ఇళ్ల జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు. 3, 4, 5వ తేదీలలో ఇళ్ల జాబితా తయారు చేసే క్రమంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం అందజేసిన ఒక స్టిక్కర్ అందించడం జరుగుతుందన్నారు. మరల, పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించడం పై మరొక్కసారి అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుం దన్నారు. సర్వే నిర్వహించే క్రమంలో మండల వ్యాప్తంగా ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ నియమించడం జరుగుతుందని, సింగరేణి మండలంలో 150 మంది ఎన్యూమరేటర్లు, పదిమంది సూపర్వైజర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం చేయడం జరుగుతుందని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో 56 ప్రధాన ప్రశ్నలు ఇతర ప్రశ్నలతో కలిపి 75 ప్రశ్నల పుస్తకాన్ని రూపొందించింది అన్నారు. ప్రభుత్వం నిర్దేశిత ప్రశ్నలకు కోడ్స్ రూపంలో సమాధానాలను తయారుచేసింది అన్నారు. సర్వే సమయంలో ఎన్యూమారేటర్లు పుస్తకంలో సూచించిన ప్రశ్నలకు ప్రభుత్వం అందజేసిన 150 పేజీల పుస్తకంలో ఉన్న కోడ్స్ ను మాత్రమే జవాబుగా వాడాలన్నారు. ఈ సర్వే నిర్వహించేందుకు ఎన్యూమరేటర్లుగా మండలంలో కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుం దన్నారు. సర్వేను జాగ్రత్తగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎస్ సంపత్ కుమార్, ఎంపీడీవో జి సురేందర్, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సదుపాయం కల్పించాలి

**ఇల్లందు, నవంబర్ 2( మనం న్యూస్):** పంట పొలాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే రెండు పంటలు పండించుకొని కుటుంబాలను పోషించుకుంటామని మామిడి గుండాల గిరిజన రైతులు తన దృష్టికి తీసుకొని వచ్చారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం నాడు ఇల్లందు మండలంలోని మామిడి గుండాల గ్రామంలోని పంట పొలాలను ఫారెస్ట్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులుతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. ముందుగా గిరిజనుల పంట పొలాలకు కరెంటు సౌకర్యం కల్పించడానికి ఏం ఆటంకాలు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులను, విద్యుత్ శాఖ అధికారులను, గ్రామంలోని గిరిజన రైతులను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల పంట పొలాలకు కరెంటు లైన్ వేయాలంటే కొంత ఫారెస్ట్ భూమి ఆటంకంగా ఉందని, కరెంటు లైన్ వేయడానికి 25 స్తంభాలు వేయవలసి ఉంటుందని, అందుకు ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం తెలుపుతున్నారని విద్యుత్ శాఖ అధికారులు, రైతులు పిఓ దృష్టికి తీసుకువచ్చారు. కరెంటు పోల్స్ ఏర్పాట్లు చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు. గిరిజన రైతుల కరెంటు కు సంబంధించిన సమస్యను త్వరలో ఫారెస్ట్ అధికారులతో సంప్రదించి ఎవరికి ఇబ్బందులు కలగకుండా కరెంటు లైన్ ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏ ఈ మునీర్ పాషా, ఎఫ్ ఆర్ ఓ సురేష్, విద్యుత్ శాఖ ఏడి కోటేశ్వరరావు, సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### -ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, నవంబర్ 2 (మనం న్యూస్):** నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పాటుపడే పోలీసులకు సహాయకారులుగా పనిచేసే హోంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని హోంగారడ్స్ సమస్యలను అసోసియేషన్ తరపున వినతిపత్రం రూపంలో ఎస్పీ కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాటాడుతూ హోంగార్డు ఆఫీసర్స్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలోని ఆస్పత్రుల్లో,విద్యా సంస్థల్లో ఫీజుల రాయితీ గురించి యాజమాన్యాలతో చర్చిస్తామని తెలియజేసారు.జిల్లాలో పనిచేసే హోంగార్డ్ ఆఫీసర్స్ అందరూ క్రమశిక్షణతో,సమయపాలన పాటిస్తూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.ఉద్యోగ పరంగా మరియు వ్యక్తిగత పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, హోమ్గారడ్స్ ఆర్ఐ నరసింహారావు,ఎంటిఓ సుధాకర్, హోంగారడ్స్ అసోసియేషన్ సభ్యులు మరియు పాలోన్నారు.

## ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును

# నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 2 (మనంప్రతినిధి) :** వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఉపాధ్యాయులు తమ ఓటు ద్వారా ఎమ్మెల్సీ ని ఎన్నుకోవాల్సి ఉన్నదని, దానికిగాను ఓటు నమోదు కు గడువు తేదీ ( నవంబర్ 6 )సమీపిస్తున్నందున, ఉపాధ్యాయులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి అర్హత వివరాలు ఉపాధ్యాయుల్లో ఎవరైతే 2018 నవంబర్ ఒకటో తేదీ నుండి 2024 అక్టోబర్ 31వ తేదీ వరకు మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు ఫామ్ 19 ద్వారా దరఖాస్తు నింపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదుకు జీవో నెంబర్ 49 ద్వారా ఉన్నత పాఠశాలలు, ప్రత్యేక పాఠశాలలు (వినికిడి లోపం, మెంటల్లీ రిటార్డెడ్, దృష్టి లోపం, ఆర్థోపెడికల్ హ్యాండిక్యాప్డ్, రిఫార్మేటరీ స్కూల్స్ మరియు ఓరియంటల్ స్కూల్స్), పండిట్ శిక్షణ కళాశాలలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, ఓరియంటల్ కళాశాలలు, సంస్కృత కళాశాలల, అధునాతన సంస్కృత పాఠశాలలు, జిల్లా విద్య మరియు శిక్షణా సంస్థలు, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ స్కూల్స్, సంగీతం నృత్య కళాశాలలు, ఒకేషనల్ జూనియర్ కళాశాలలు ఓరియంటల్ ఉన్నత పాఠశాలలు, అరబిక్ ఉన్నత పాఠశాలలు, అరబిక్ కళాశాలలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలు, తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ద్వారా నిర్వహించబడే రెసిడెన్షియల్ హై స్కూల్స్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ , తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ , తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేట్ క్లాసెస్ వెల్ఫేర్ రియల్డెంట్లాల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ,(ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీ ఇన్ ఎడ్యుకేషన్) మరియు సిటిఇలు (కళాశాలలు)ఉపాధ్యాయ విద్య) సిరామిక్ సంస్థలుమైనింగ్ సంస్థలు, సెంట్రల్ క్రాఫట్స్ ఇన్స్టిట్యూట్స్ విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్లు, పారిశ్రామిక శిక్షణా సంస్థలు / కేంద్రాలు (ఐటిఐలు), రాష్ట్ర మోడల్ స్కూల్స్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పని చేసే వారు అర్హులని తెలిపారు.

## పీజీ కళాశాలను సందర్శించిన రిజిస్ట్రార్

**ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్):** నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలను రిజిస్టర్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. అధ్యాపకులు, సిబ్బంది పనితీరుని అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధిలో అధ్యాపకులే కీలకమన్నారు. పరిశోధనాత్మక బోదనలతో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ప్రవేశాల సంఖ్యను పెంచవచ్చన్నారు. కళాశాలకు కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వై వెంకయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణనపై బూత్‌లెవల్‌లోకి ప్రచారం చేయాలి

### అవగాహనా సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల



**ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణనపై ప్రచారాన్ని బూత్ లెవల్‌లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో శనివారం జరిగిన అవగాహనా సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణనపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఓబిసి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంఎల్‌సిలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, టిపిసిసి అధికార ప్రతినిదులు కొరివి వెంకటరత్నం, మద్ది శ్రీనివాసరెడ్డి, ఐఎన్‌టియుసి, మహిళా, కిసాన్, మైనారిటీ, సేవాదళ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, కమర్తపు మురళి ,వివిధ సంఘాల నాయకులు లింగాల రవికుమార్, శెట్టి రంగారావు పాల్గొన్నారు.




## ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం

- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, నవంబర్ 2( మనం న్యూస్):** భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఐ, వాసవి అసోసియేషన్ యు.ఎస్.ఎ వారి సహకారంతో ఉచిత నేత్ర శాస్త్ర చికిత్స శిబిరం కార్యక్రమ వాహనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. కంటి చూపు తక్కువ ఉన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి ప్రఖ్యాతిగాంచిన పుష్పగిరి కంటి ఆసుపత్రి, సికింద్రాబాద్ వారిచే ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ నెల 6న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు మారుతి నర్సింగ్ కాలేజ్ కూనవరం రోడ్డు నందు నేత్ర శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షులు ఎస్ఎల్ కాంతారావు నాయకులు ఎండి నవాబ్,రెడ్ క్రాస్ సభ్యులు సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఎన్నికష్టాలో...

- వర్షాభావంతో ఎండిపోతున్న వరి చేలు
- ఆయిల్ ఇంజన్లతో సాగునీటి సరఫరా
- పంట చేలే పడక గదులు



**చర్ల, నవంబర్ 1 (మనం న్యూస్) :** తీవ్ర వర్షాభావ పరిస్థితులు అన్నదాతలకు కష్టాలను తెచ్చిపెట్టాయి. గత నెల రోజులుగా వరణుడు మొహం చాటేడంతో చేతికి వచ్చిన వరి,పత్తి పంటలు ఎండిపోతున్నాయి. పంటలను దక్కించుకునేందుకు పడరానిపాట్లు పడితున్నారు. రాత్రనకా పగలనకా పంటచేల వద్ద నిద్రాహారాలను మాని ఆయిల్ ఇంజన్లు, విద్యుత్ మోటార్ల ద్వారా చేలకు నీరు పెడుతూ శ్రమిస్తున్న వైనంపై 'మనం' అందిస్తున్న ప్రత్యేక కథనం.

చర్ల మండలంలో ప్రతి ఏటా సుమారు 18 వేల ఎకరాలలో అన్నదాతలు వరి పంటను, మరో నాలుగు వేల ఎకరాలలో పత్తిపంటను సాగుచేస్తున్నారు. ఇందులో 10,500 ఎకరాలకు తాలిపేరు ప్రాజెక్ట్ ఆయకట్టు క్రింద సాగవుతుండగా మరో 3,500 ఎకరాలను విద్యుత్ మోటార్లు, చెక్ డ్యాం లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ల క్రింద సాగుచేస్తుండగా మరో నాలుగు వేలరాలను రైతులు కేవలం ఆకాశవాయి ఆదారంగా సాగుచేస్తున్నారు. ఈ పంటలన్నీ వర్షాలు పడితే ఫంట చేతికి వస్తుంది. లేకుంటే ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతుంటారు. గత నెల రోజులుగా చర్ల మండలంలో చినుకు వర్షం పడక తీవ్ర వర్షాభావ పరిస్దితులు నెలకొన్నాయి. గత అక్టోబర్ నెలలో కేవలం నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. నెల రోజుల పాటు వర్షాలు కురియక పోవడంతో ఆకాశవాయి క్రింద సాగుచేసిన వరి, పత్తి చేలు ఎండిపోతున్నాయి. ప్రస్తుతం వరి పొట్ట దశకు చేరుకోవడంతో వాటికి నీరు అవసరం ఉంటుంది. ఈ దశలో వర్షాలు కురియక పోవడంతో ఎండిపోతున్నాయి. పొట్టదశను దాటి కంకి పోసుకునే సమయం నీరులేక దాన్యం తాలుగా మారి దిగుబడి తగ్గడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. మరో వైపు వందల ఎకరాలలో సాగుచేసిన పత్తి పంట కూడా వర్షం జాడలేకపోవడంతో ఎండిపోతోంది. ఉన్నదంతా ఊడ్చిపెట్టి సాగుచేసిన వరి, పత్తి చేలు కళ్లెదుటే ఎండిపోతుండటంతో వాటిని దక్కించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. చిన్నపాటి కుంటలు, కాల్వలకు, చెరువులకు ఆయిల్ ఇంజన్లు పెట్టి నీటిని తోడుతున్నారు. రాత్రనకా పగలనకా చేల వద్దే నిద్రాహారాలను మాని పంటను దగ్గించేందుకు పోరాడుతున్నారు. పంట చేలనే పడక గదులుగా మార్చుకొని రాత్రి సమయంలో విషసర్పాలకు భయపడకుండా కఠిక నేలపై నిద్రిస్తున్నారు. ఇంత కష్టపడ్డా ఫలితం దక్కేలా కనిపించడం ఉన్న కొద్దిపాటి నీటిని తోడినా అవి చాలక పోవడం, మరోవైపు వర్షాలు కురియక పోవడం వల్ల కొన్ని చేలు ఎండి పోతున్నాయి. ఖరీఫ్ ప్రారంభ దశలో అదిక వర్షాలతో సతమతమయిన రైతులు ఫ్రస్తుతం వర్షాభావ పరిస్దితులతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎకరానికి 30 నుండి 40 వెల రూపాయల వరకు పెట్టిబడి పెట్టామని వాపోతున్నారు. పంటలు ఎండిపోతే తీవ్రంగా నష్టపోతామని మనోవేదనకు గురవుతున్నారు.



## డబుల్ ధమాకా లాగా అభివృద్ధి చేస్తాం

- నియోజకవర్గం కు 3500 ఇందిరమ్మ ఇండ్లు.. ఎలాంటి పైరవీలు ఉండవు ఎంపీ కడియం కావ్య

**లింగాల ఘణపురం, నవంబర్ 2 (మనం న్యూస్):** నాన్నయేమో ఎమ్మెల్యే,బిడ్డ ఎంపీ ఇద్దరం ఒకే పార్టీలో వచ్చే నిధులతో నియోజకవర్గంను డబుల్ ధమాకా లాగా అభివృద్ధి చేస్తామని ఎంపీ కడియం కావ్య అన్నారు,మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పదిసంవత్సరాల పాలనలో అన్ని అప్పులే చేసారు తప్ప చేసింది ఏమిలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం కూడా కావటం లేదని,అప్పుడే ప్రభుత్వం పై విమర్శలు చేయటం సరికాదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గం కు 3500 ఇవ్వటం జరుగుతుందని, దీనిలో ఎలాంటి పైరవీలు ఉండవు అని అర్హువులైన ప్రతి ఒక్కరికి ఇస్తామని తేలిపారు.


## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

**నర్మెట, నవంబర్ 2 (మనం న్యూస్):** నర్మెట పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయాన్ని ఏసిపి పార్థసారథి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలు భాగంగా పలు రికార్డులను ఫైళ్లను పరిశీలించారు. పరిసర ప్రాంతాలను వెహికల్స్ ను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీలు సీఐ అబ్బయ్య ఎస్సై నైనాల నగేష్ సిబ్బంది ఉన్నారు.



# కేటీఆర్ నీకు వేల కోట్ల ఆస్తి ఎక్కడి నుంచి వచ్చిందో బయటపెట్టాలి బిడ్డా

- మేము అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పి తెలంగాణలో పాదయాత్ర చేయాలి
- 2014 నుండి 2024 వరకు ఎన్ని ఆస్తులు సంపాదించావో బయట పెట్టాలి
- పది సంవత్సరాల్లో తెలంగాణను దోచుక తిన్నారు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ, నవంబర్ 2 (మనం బ్యూరో ):** ప్రస్తుత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 2014 ఎన్నికల అఫ్డవెట్లో చూపించిన ఆస్తులకు 2024 ఎన్నికల అఫ్డవిట్ లో దాఖలు చేసిన ఆస్తులకు వేల కోట్లు పెరిగిపోయాయని అవన్నీ ఏం చేసి సంపాదించావో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పి నీవు తెలంగాణ ప్రాంతంలో పాదయాత్ర మొదలుపెట్టాలని స్టేషన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దుయ్యాబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామాజిక ఆర్థిక రాజకీయ మరియు కుల సర్వే పై నిర్వహించిన దిశా నిర్దేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కడియం కావ్య ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాట్లాడుతూ వేల కోట్ల ఆస్తులు వ్యవసాయం చేస్తే వచ్చాయా పరిశ్రమలు పెట్టుకున్నావా ఒకవేళ నీవు అన్ని వేల కోట్లు సంపాదించావు కదా అదేదో తెలంగాణ యువకులకు ఆ మంత్రం చెప్తే మా యువకులు కూడా సంపాదించుకుంటారు కదా అని ఎద్దేవ చేశారు. సోషల్ మీడియా అని వందలాదిమందిని పెట్టి వారికి జీతాలు ఇచ్చి పోస్టులు పెట్టించుకుంటున్న గతి పట్టిందని అన్నారు. కేటీఆర్ ముందుగానే పసిగట్టి టిఆర్ఎస్ కార్యకర్తలకు సిద్ధంగా ఉండాలి ఎప్పుడైనా అరెస్టు చేయవచ్చని చెపుతూ వస్తున్నాడు. కానీ కేటీఆర్ తప్పులు చేసి ఎప్పుడైనా జైలుకు వెళ్లి పరిస్థితి ఉందని కార్యకర్తలను సిద్ధం చేస్తూన్నాడని అన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీ దోపిడీ చూడలేకనే నేను బయటికి వచ్చానని తప్పులు చేస్తే సహించేవాడని కాదని అన్నారు . 55 కోట్లకు ఆడిట్ లేకుండా లెక్కలే లేవని అన్నారు. ఇలాంటి దొంగ లెక్కలు ఎన్ని ఉన్నాయో వారికే తెలియాలని అన్నారు. మనమందరము కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టే అభివద్ధికి పాటుపడి ఉండాలని అన్నారు. అనంతరం అనంతరం కడియం కావ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ తలపెట్టిన జూడో యాత్రకు ఎంత స్పందన వచ్చిందో కుల గణన సర్వేకు కూడా ఎంతో స్పందన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీడికల్ బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు...

- జనగామ, యాదగిరిగుట్టల నుండి జీడికల్ వెళ్లేందుకు భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాం
- బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వసతుల కల్పన మెరుగుకు చర్యలు తీసుకుంటాం
- రహదారి మరమ్మత్తులు చేపడతాం, విద్యుత్ సౌకర్యం, పోలీసు శాఖ భద్రత, వైద్య సౌకర్యాలు కల్పిస్తాం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ, నవంబర్ 2 (మనం బ్యూరో):** జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలంలోని జీడికల్ లో నిర్వహించే రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జిల్లా లోని లింగాల ఘన్పూర్ మండలంలో ఉన్న జీడికల్ శివాలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలిపారు.జీడికల్ శివాలయం ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ అత్యంత పురాతన దేవాలయం గా పేర్కొన్నారు .నవంబర్ 14వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఘనంగా చేపడతామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయిస్తామన్నారు. అదేవిధంగా తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యాలు, మహిళలకు ప్రత్యేక భద్రత కల్పిస్తామన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా, పోలీస్ వారిచే భద్రత కు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు, వైద్య శిబిరములు నిర్వహణ, 108 వాహనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ... సంబంధిత అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించి ఏర్పాట్లు చేపడతారన్నారు. బస్సు సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయిస్తామన్నారు.బ్రహ్మోత్సవాల కాలంలో నిరంతరంగా పర్యవేక్షణ ఉంటుందని, పరిశుభ్రత కొరకు అదనంగా శానిటేషన్ వర్కర్స్ ను ఏర్పాటు చేసి పారిశుధ్యం మెరుగుపరుస్తామన్నారు.ఈ సమావేశంలో జనగామ ఆర్డీవో గోపి రామ్, ఏసిపి బీమ్ శర్మ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారి వేణు మాధవ్ ,జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, జిల్లా వైద్య శాఖ అధికారి కే. మల్లికార్జున్ రావు, దేవాదాయ శాఖ ఈవో లు వంశీ, రాములు, అర్చకులు భార్గవాచార్య ఎక్స్ చైర్మన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి

**చండూరు, నవంబర్ 2 (మనం న్యూస్):** డిసెంబర్ 2,3,4, తేదీలో మిర్యాలగూడలో జరిగే సిపిఐ(ఎం ) బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ముద్రించిన బహిరంగ సభ కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు నల్గొండ జిల్లాను సస్యశ్యామల చేసే శ్రీశైలం సొరంగం మార్గం, గండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వలన పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదు అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దీవాలి తీయించాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్ష లాగా మారింది అన్నారు.ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరియాయి అన్నారు. నిరుద్యోగం, అవినీతి, ధరలు విలయ తాండవం చేస్తున్నాయన్నారు 20వేల మందితో, రెండు వేల మంది హెడ్సెట్ తో, వెయ్యి మంది రెడ్ సారీ తో, కోలాటా లాటలు, నృత్యం ఆటపాటలతో భారీగా ర్యాలీతో బహిరంగ సభ జరునట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పార్లమెంట్లో చట్టం చేయాలని, మహిళలపై దాడులు,అత్యాచారాలు అరికట్టాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, డిపిఆర్ ను ఆమోదించాలని, ప్రభుత్వ శాఖలో వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి చెల్లించాలని పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చండూరు మండల కార్యదర్శి జరీపోతుల ధనంజయ, మోగదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, దుబ్బాక సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు



**చిట్యాల, నవంబర్ 2 (మనం న్యూస్ ):** మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తేదీ నుండి 5 వ తేదీ వరకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు ఈఈ శాంత కుమారి తెలియజేశారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్లంబింగ్ విభాగం లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ చిట్యాల మరియు నార్కెట్ పల్లి మండలాలలో ఉన్న గ్రామ సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునుఅని తెలిపారు. త్రాగునీటి సరఫరా లో నీటి వృధాలను, పైప్ లైన్ లీకేజీలను, మరమ్మతులను సకాలంలో పూర్తి చేసి పరిశుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నరసింహా మరియు ఎంపీడీవో జయలక్ష్మి ఏఈలు మరియు గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్

**తుంగతురి, నవంబర్ 2 ,( మనం న్యూస్ )** వసతి గృహంలోని విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులతో మమేకమై, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల చేసి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా చిన్నతనంలో ప్రభుత్వ పాఠశాల వసతి గృహాలు చదువుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారునిగా పనిచేస్తూ నేడు ఎమ్మెల్యేగా రావడం సంతోషకరమైన విషయం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యార్థులు అన్ని విధాలుగా కష్టాలు అనుభవించినట్టు తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల ప్రయోజనాల దుష్ట చార్జీలు పెంచడం హర్షించదగ్గ విషయం అన్నారు. తుంగతుర్తిలో రానున్న రోజుల్లో నూతన డిగ్రీ కాలేజ్, పారిశ్రామిక కేంద్రం, తిరుమలగిరిలో ఇంటిగ్రేటెడ్ స్కూలు 300 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అడుగక ముందే పాఠశాలకు 10 లక్షల వ్యయంతో సిసి రోడ్ ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థుల కోసం నూతన ఆరో ప్లాంట్, డార్మెంటరీ భవనానికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఎమ్మెల్యేను చూసి విద్యార్థులు కేరింతలు కొట్టడం ఆకర్షణకు చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషు కుమార్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, లింగయ్య, ఎల్ సోజ్ నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, రాములు యాదవ్, ముత్యాల వెంకన్న, కొండరాజు ప్రిన్సిపాల్ సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.




## నేటి బీసీ గర్జన బహిరంగ సభకు తరలి రావాలి

- బీసీ రాజకీయ చైతన్య వేదిక కో కన్వీనర్ అర్జున్



**మిర్యాలగూడ, నవంబర్ 2 (మనం న్యూస్):** ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ కోసం సాగిన ఉద్యమం నుంచి ఇతర హక్కుల సాధనకు చేస్తున్న పోరాటంలో బీసీ వర్గాలు ముందుండి పోరాటం చేస్తున్నాయని... అదే స్థాయిలో రాజ్యాధికారమే లక్ష్యంగా ఈనెల 3వ తేదీన నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని ఎన్ఎస్పీ స్టేడియంలో బీసీ రాజకీయ చైతన్య వేదిక, బీసీ జేఏసీ సంయుక్తంగా నిర్వహిస్తున్న బీసీ గర్జన బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి రావాలని బీసీ రాజకీయ చైతన్య వేదిక కో కన్వీనర్ తమ్మడబోయిన అర్జున్ పిలుపునిచ్చారు. శనివారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అధికారం దక్కితేనే దేశ సంపదలో బీసీల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో అధికారం చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనకు... బీసీ వర్గాల్లోని మేధావులు హాజరుకానున్న బీసీ బహిరంగ సభకు ప్రాంత ప్రజలు తరలివచ్చి తమ హక్కుల సాధనకు తమ వంతు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు కోల సైదులు, మారం శ్రీనివాస్, గంగ పుత్ర సైదులు, జయరాజ్, తిరుమలగిరి అశోక్, మహేష్, శివ, నాగభూషణం, మురళి, నీలం ఆంజనేయులు, లోహిత్, చంద్ర తదితరులున్నారు.

## సింగిల్ విండో కార్యాలయం ముందు ధర్నా

**చిట్యాల, నవంబర్ 2(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం మహేష్, సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను మాట్లాడుతూ ఎలిమినేడు చిన్నకాపర్తి గ్రామంలో ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి కొట్టుకుపోయిన ధాన్యం నష్టం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు రోజులైనా ఇంతవరకు అధికారులు తడిసిన ధాన్యం పరిశీలించలేదు ఎంత నష్టం జరిగిందో పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించలేదు కావున వెంటనే పిఏసిఎస్ పాలకవర్గం అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చిన్నకాపర్తి గ్రామ కార్యదర్శి కోనేటి రాములు రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు రూపని పెద్దయ్య, వెల్మినేడు గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్ గ్రామ శాఖ - కార్యదర్శి నాతి వెంకటరామయ్య, గ్రామ శాఖ కార్యదర్శి సురుకంటి మోహన్ రెడ్డి, దేశ బోయిన నరసింహ, ఆరూరి శంభయ్య, ఆడెపు రమేష్, పాపిరెడ్డి చిన్నకాపర్తి గ్రామ శాఖ నాయకులు బొడ్డు నరసింహ, వీరమల్ల చంద్రయ్య, వీరమల్ల ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.



SPORTS
మనం స్పోర్ట్స్ 8
ఆదివారం 3 నవంబర్ 2024



# దిల్లీ కెప్టెన్‌గా శ్రేయస్

ఐపీఎల్ మెగా వేలానికి ఉత్కంఠగా ఎదురుచూసిన ఆటగాళ్ల రిటెన్షన్ లిస్ట్ వచ్చేసిన సంగతి తెలిసిందే. గత సీజన్లో కోల్కతాను ఛాంపియన్గా నిలిపిన టీమ్ఇండియా స్టార్ ఆటగాడు శ్రేయస్ ఆ ఫ్రాంఛైజీ అట్టిపెట్టుకోలేదు. ఐపీఎల్ రిటెన్షన్ లిస్ట్లో అవకాశం రాలేదు. దీంతో అతడి ఐపీఎల్ భవిష్యత్తు కాస్త గందరగోళంగా మారింది. శ్రేయస్ ఏ జట్టు తరఫున ఆడతాడనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈక్రమంలోనే దీనిపై చిన్న అప్డేట్ బయటకొచ్చింది.

### శ్రేయస్ కోసం భారీ మొత్తం..

శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్లో దిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు దిల్లీ కాపిటల్స్ సహ యజమాని జీఎంఆర్ గ్రూప్ అతడికి హామీ ఇచ్చినట్లు సమాచారం. వేలంలో అతడిని తీసుకుంటుందని కథనాలు వస్తున్నాయి. తమ వద్దనున్న రూ.73 కోట్లలో ఎక్కువ మొత్తం శ్రేయస్ కోసం పెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. గత సీజన్లో అతడు కోల్కతాను ఛాంపియన్గా నిలిపాడు.

# పట్టు బిగించిన టీమ్ఇండియా

| శుభ్మన్ గిల్ | రిషభ్ పంత్ |
|---|---|
| 90 | 60 |



ముంబయి: వాంఖడే వేదికగా న్యూజిలాండ్తో జరుగుతున్న మూడో టెస్టులో భారత్ పట్టుబిగించింది. తొలి ఇన్నింగ్స్లో 86/4 స్కోరుతో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్.. 263 పరుగులకు ఆలౌటైంది. శుభ్మన్ గిల్ (90; 146 బంతుల్లో), రిషభ్ పంత్ (60; 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) కీలక ఇన్నింగ్సు ఆడారు. వాషింగ్టన్ సుందర్ (38≠) రాణించాడు. ఈ క్రమంలోనే భారత్ 28 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్సు ఆరంభించిన న్యూజిలాండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ప్రస్తుతం కివీస్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. విల్ యంగ్ (51;100 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకంతో మెరవగా.. మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేదు. మ్యాట్ హెన్రీ (10) తొమ్మిదో వికెట్గా వెనుదిరగ్గా.. అజాజ్ పటేల్ (7 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4, అశ్విన్ 3, ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. సెకండ్ ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే భారత పేసర్ ఆకాశ్ దీప్ న్యూజిలాండ్కు షాక్ ఇచ్చాడు. అతడు అద్భుతమైన ఇన్స్వింగర్తో టామ్ లేథమ్ (1)ని క్లీన్బౌల్ చేశాడు. నిలకడగా ఆడిన మరో ఓపెనర్ డేవాన్ కాన్వే (22).. సుందర్ బౌలింగ్లో గిల్కు చిక్కాడు. తర్వాతి ఓవర్లోనే రచిన్ రవీంద్ర (4)ను అశ్విన్ వెనక్కి పంపాడు. అనంతరం విల్ యంగ్, డారిల్ మిచెల్ (21) నిలకడగా ఆడి అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని జడేజా విడగొట్టాడు. మిచెల్ భారీ షాట్గా గాల్లోకి లేచిన బంతిని అశ్విన్ పరుగెత్తుకుంటూ అద్భుతంగా ఒడిసిపట్టాడు. కాసేపటికే బ్లండెల్ (4)ని జడేజా పెవిలియన్కు చేర్చాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్ (26; 14 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సు) దూకుడుగా ఆడాడు. ఒకే ఓవర్లో రెండు సిక్సు బాదిన ఫిలిప్సును అశ్విన్ బోల్తా కొట్టించాడు. జడ్డూ బౌలింగ్లో ఇష్ సోధి (8).. షార్ట్ కవర్లో ఉన్న కోహ్లీకి చిక్కాడు. ఒంటరి పోరాటం చేసిన విల్ యంగ్ అశ్విన్కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలి ఇన్నింగ్స్లో భారత ఆటగాళ్లలో కోహ్లీ (4), జడేజా (14), సర్ఫరాజ్ ఖాన్ (0) నిరాశపర్చగా.. యశస్వి జైస్వాల్ (30), రోహిత్ శర్మ (18) పరుగులు చేశారు. ఫస్ట్ ఇన్నింగ్స్లో కివీస్ 235 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.



# పాంటింగ్ వ్యూహాత్మక వ్యాఖ్యలు

మెగా వేలంలో కీలక ప్లేయర్లను తీసుకోవాలనే ఉద్దేశంతో ఉంది. అందులోనుంచి ఒకరికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. ఐపీఎల్ ఆయా జట్లకు సారథులుగా వ్యవహరించిన రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వంటి భారత స్టార్లు ఈ రేసులో ఉన్నారు. వీరిలో ఒకరిని పంజాబ్ తీసుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. వీటిపై ఇటీవల ప్రధాన కోచ్గా నియమితులైన రికీ పాంటింగ్ స్పందించాడు. "కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. రిటెన్షన్ లిస్ట్తో నా ప్రయాణం ప్రారంభమైంది. మా వ్యూహం స్పష్టంగా ఉంది. కేవలం ఇద్దరు అన్క్యాప్డ్ ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకొని వేలంలోకి వస్తున్నాం. కొత్త స్క్వాడ్ను తీసుకోవడానికి మా పర్సులో సొమ్ము కూడా బానే ఉంది. గత సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఈసారి మాత్రం పంజాబ్ను ప్లేఆఫ్స్ రేసులో నిలిపేందుకు ప్రయత్నిస్తాం. అందులోభాగంగా కోచింగ్ సిబ్బందిని మార్చుకున్నాం. ఈసారి మెగా వేలంలో స్టార్ ప్లేయర్లు రాబోతున్నారు.

## రిషభ్ పంత్ అత్యంత విలువైన ఆటగాడు

టీమ్ఇండియా యువ వికెట్కీపర్ రిషభ్ పంత్ భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ప్రశంసల వర్షం కురిపించాడు. పంత్ ఆధునిక టెస్టు క్రికెట్లో అత్యంత విలువైన ఆటగాడని పేర్కొన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్లో పంత్ దూకుడుగా ఆడుతూ అభిమానులను అలరిస్తున్న సంగతి తెలిసిందే. మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్లో పంత్ (60; 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) ఆకట్టుకున్నాడు. అతడు 36 బంతుల్లోనే అర్ధ శతకం బాదడం విశేషం.

# క సీక్వెల్ కిరణ్ క్లారిటీ



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ మూవీ 'క' దీపావళి కానుకగా రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ దగ్గర పాజిటివ్ టాక్ను సొంతం చేసుకుంది. ఈ సినిమాను దర్శకద్వయం సుజిత్, సందీప్లు డైరెక్ట్ చేశారు. ఇక ఈ సినిమాలోని కంటెంట్ సరికొత్తగా ఉందని చిత్ర యూనిట్ ముందునుండీ ప్రచారం చేస్తూ వచ్చింది. ఇక ఈ సినిమా సక్సెస్ మీట్ను మేకర్స్ తాజాగా నిర్వహించారు. ఈ సక్సెస్ మీట్లో కిరణ్ అబ్బవరం ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నాడు. అయితే, కిరణ్ అబ్బవరం 'క' సినిమా సీక్వెల్ కూడా క్లారిటీ ఇచ్చాడు. ఈ సీక్వెల్ చిత్రానికి సంబంధించిన అనౌన్స్మెంట్ను ఓ వారంలో అనౌన్స్ చేస్తామని ఆయన వెల్లడించారు. దీంతో 'క' చిత్రానికి సంబంధించిన సీక్వెల్ మూవీ ఇంకా ఎలాంటి కంటెంట్తో వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. మరి కిరణ్ అబ్బవరం 'క' చిత్ర సీక్వెల్ను ఎప్పుడు అనౌన్స్ చేస్తాడా అనేది ప్రస్తుతం హాట్ టాపిక్గా మారింది.

# వరుణ్ తేజ్ ర్యాంపేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మట్కా' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు కరుణ కుమార్ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్గా రూపొందించాడు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ విభిన్నమైన గెటప్స్లో కనిపిస్తుండటంతో ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడింది. ఇక తాజాగా ఈ చిత్ర ట్రైలర్ను మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా లాంచ్ చేశారు. మట్కా ట్రైలర్ పవర్ఫుల్గా కట్ చేశారు మేకర్స్. ఈ సినిమా కథను రివీల్ చేసే విధంగా ట్రైలర్ కట్ ఉంది. ఇక ఈ ట్రైలర్లో కొన్ని పవర్ఫుల్ డైలాగ్స్ కూడా పేలాయి. వరుణ్ తేజ్ విభిన్న ఎమోషన్స్లో ట్రైలర్లో ఆకట్టుకున్నాడు. ఆయన డైలాగ్ డెలివరీ కూడా సూపర్గా ఉంది. ఇక జీవీ.ప్రకాశ్ కుమార్ బీజీఎం ఈ ట్రైలర్ను నెక్స్ట్ లెవెల్కి తీసుకెళ్లిందని చెప్పాలి. కూలీ నుండి మట్కా కింగ్గా వరుణ్ తేజ్ ఎలా ఎదిగాడనేది మనకు ఈ సినిమాలో చూపెట్టనున్నారు. మొత్తానికి వరుణ్ తేజ్ ఈసారి సాలిడ్ సబ్జెక్ట్తో పాటు పవర్ఫుల్ పర్ఫార్మెన్స్తో మనముందుకు వస్తున్నాడని చెప్పాలి. ఈ సినిమాను పీరియాడిక్ చిత్రంగా తెరకెక్కించారు.

# సాయి పల్లవి క్రేజ్



ఇప్పుడు అమరన్ మూవీతో థియేటర్లలో సందడి చేస్తున్నారు సాయిపల్లవి. దివంగత మేజర్ ముకుంద రాజన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఆ సినిమాలో కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ లీడ్ రోల్ పోషించారు. ఆయన సతీమణి ఇందు రెబెకా వర్గీస్ రోల్ లో సాయిపల్లవి యాక్ట్ చేశారు. దీపావళి కానుకగా తెలుగు, తమిళ భాషల్లో విడుదలైన అమరన్ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తోంది. బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో దూసుకెళ్తోంది. తమిళంలో శివకార్తికేయన్ మూవీ కనుక అమరన్ మంచి కలెక్షన్లు సాధించడం పెద్ద విషయమేమి కాదు.. కానీ తెలుగులో దూకుడు చూసి ట్రేడ్ పండితులు కూడా షాక్ అవుతున్నారట. ఫస్ట్ డే మార్నింగ్ షోలకు అనేక చోట్ల హౌస్ ఫుల్ బోర్డులు కనిపించడం చూసి అంతా ఆశ్చర్య పోయినట్లు తెలుస్తోంది. కిరణ్ అబ్బవరం క, దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ చిత్రాలతో పోటీ ఉన్నా.. అనేక ప్రాంతాల్లో అమరన్ అదరగొడతుండడం విశేషమనే చెప్పాలి. అయితే సాయి పల్లవికి తెలుగులో ఉన్న క్రేజ్ వల్లే అమరన్ కు టాలీవుడ్ లో మంచి వసూళ్లు వస్తున్నాయని నెటిజన్లు చెబుతున్నారు సాయి పల్లవి క్రేజ్ అట్లుంటది మరి అని కామెంట్లు పెడుతున్నారు. సినిమాలో ముద్దుగుమ్మ తన యాక్టింగ్ తో హృదయాలను బరువెక్కించారని చెబుతున్నారు. వేరే లెవెల్ లో యాక్టింగ్ చేశారని అంటున్నారు. తెలుగులో ప్రమోషన్స్ తక్కువే జరిగినా.. సాయి పల్లవి ఫ్యాక్టర్ బాగా పనికొచ్చిందని అంటున్నారు.

# 'ఫౌజీ'లో చేరిన ప్రభాస్!

మనం మూవీ
manammovie

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాలను చేస్తూ దూసుకెళ్తున్నాడు. ఇప్పటికే దర్శకుడు మారుతి డైరెక్షన్లో 'ది రాజా సాబ్' చిత్రంలో నటిస్తున్న ప్రభాస్ తన నెక్స్ట్ మూవీని దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్లో స్టార్ట్ చేశాడు. ఇక ఈ రెండు సినిమాలపై ప్రభాస్ ప్రస్తుతం పూర్తి ఫోకస్ పెట్టాడు. హార్రర్ కామెడీ జోనర్లో తెరకెక్కుతున్న 'ది రాజా సాబ్' చిత్రంలో ప్రభాస్ రెండు వైవిధ్యమైనా పాత్రల్లో నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అయితే, హీరో లేని సీన్లు తెరకెక్కిస్తున్నారట మేకర్స్. అటు హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న పీరియాడిక్ వార్ మూవీ 'ఫౌజీ' రెగ్యులర్ షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షూటింగ్లో ప్రభాస్ ఇటీవల జాయిన్ అయ్యాడు. పలు కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారట మేకర్స్. ఈ సినిమాలో అందాల భామ ఇమాన్వి హీరోయిన్గా పరిచయం అవుతోంది. ఇలా ప్రభాస్ నటిస్తున్న రెండు సినిమాలు కూడా బిజీగా షూటింగ్ జరుపుకుంటుండటం విశేషం.



## పుష్ప-2 స్పెషల్ సాంగ్ కోసం
# యంగ్ బ్యూటీ..?

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ మూవీ 'పుష్ప-2' కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో అందరికీ తెలిసిందే. దర్శకుడు సుకుమార్ తనదైన మార్క్‌తో రూపొందిస్తున్నాడు. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రికార్డుల వేటను ఈ చిత్రంతో కంటిన్యూ చేయాలని చూస్తున్నాడు. అయితే, ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి వార్త వచ్చినా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. 'పుష్ప-2' మూవీలో ఐటెం సాంగ్ కోసం చాలా మంది పేర్లు వినిపించాయి. అయితే, బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ ఈ సాంగ్‌లో కనిపించనుందనే వార్త దాదాపు ఖరారయ్యింది. కానీ, ఇప్పుడు శ్రద్ధా ప్లేస్‌లో వేరొక యంగ్ బ్యూటీ పేరు వినిపిస్తోంది. టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల 'పుష్ప-2' మూవీలో స్పెషల్ సాంగ్‌లో మెరవనుందనే టాక్ చక్కర్లు కొడుతోంది. దీంతో ఒక్కసారిగా అందరూ ఈ సాంగ్ ఎలా ఉండబోతుందా.. బన్నీతో శ్రీలీల డ్యాన్స్ చేస్తే పర్ఫెక్ట్‌గా ఉంటుందని వారు నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. మరి నిజంగానే శ్రీలీల ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ చేయనుందా.. అనేది తెలియాల్సి ఉంది.

## కంప్లీట్ ప్యాకేజ్ ఎంటర్టైనర్ లా
# ధూం ధాం ట్రైలర్




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో హీరోయిన్లు చేతన్ కృష్ణ అలాగే హెబా పటేల్ లు జంటగా దర్శకుడు మచ్చ సాయి కిషోర్ తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమానే ధూం ధాం. మరి మొదటి నుంచి కూడా ఒక సాలిడ్ ఎంటర్టైనర్ లా ప్రామిసింగ్ కంటెంట్ తో అలరిస్తూ వచ్చిన ఈ సినిమా నుంచి మేకర్స్ ఇపుడు ఫైనల్ గా ట్రైలర్ కట్ ని రిలీజ్ చేశారు. మరి ఈ ట్రైలర్ అయితే చూసేందుకు ఒక కంప్లీట్ ప్యాకేజ్ లా ఎంటర్టైనింగ్ గా ఉందని చెప్పొచ్చు. మరి వెన్నెల కిషోర్ పై సీన్స్ తో మొదలై మంచి ఎంటర్టైనింగ్ గా అనిపించింది అని చెప్పాలి. అలాగే హీరో చేతన్ కూల్ లుక్స్ లో హెబాతో కలిసి వేసిన స్టెప్స్ బాగున్నాయి. ఇంకా మంగ్లీ సాంగ్ విజువల్స్ కూడా సినిమాలో సెలబ్రేషన్ లా కనిపిస్తున్నాయి. ఇక వీటితో పాటుగా నటుడు సాయి కుమార్ పై కొన్ని సీరియస్ సీన్స్ తో సినిమాలో ఇంట్రెస్టింగ్ టర్నింగ్ పాయింట్స్ కూడా ఉన్నట్టు కనిపిస్తుంది. అలాగే దీనితో పాటుగా గోపి సుందర్ ఇచ్చిన స్కోర్ ట్రైలర్ లో బాగుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.